www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 17 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 316 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..



# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

- కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్
- సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం
- నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...విచారణ మే 15కు వాయిదా


**న్యూఢిల్లీ,ఏప్రిల్16( వెలుతురు):** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరపున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు

2 లో..




## సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

- 55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు
- రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు



2 లో..

## జపాన్ చేరుకున్న సీఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):** వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు- పలువురు తమిళనాడుకు

2 లో..

## దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

- దేశాన్ని అవినీతమయంగా చేశారు
- కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

**న్యూఢిల్లీ,ఏప్రిల్16( వెలుతురు):** నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతేకానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు- ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి



జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు

2 లో..

## భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి

- నేటి నుంచి పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు
- ప్రత్యేక ఫార్మాట్‌లో దరఖాస్తు
- మద్దూర్ మండలంలో ప్రారంభించనున్న రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 16:**

భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. భూభారతి అవగాహన సదస్సులపై గురువారం నాడు ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. ఈ



చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడం తోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో రేపటినుంచి ( 17వ తేదీ) రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశామని అలాగే భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసే నాలుగు మండలాల్లో

2 లో..

### ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల అభివృద్ధికి...

## ప్రత్యేక సాయం అందించండి

- సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయండి
- కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లకు బండి సంజయ్ వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రులు
- తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 16:** ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాలను ఆధ్యాత్మిక విశ్రాంతి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కోరారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి




కోసం ప్రత్యేక సహాయ (SASCI) పథకం కింద నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. అట్లాగే



సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర రక్షణ

2 లో..

## సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

- ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్న కెటిఆర్



2 లో..

## తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

- ఈదురుగాలులతో వానలు పడే అవకాశం

**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):** తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,

2 లో..

## రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

- ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించండి
- గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పల కుప్ప
- అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం
- అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు భేటీ

**అమరావతి ,ఏప్రిల్16 ( వెలుతురు):** రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం



ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు-

2 లో..

## ప్రతిష్టాత్మకంగా జల వికాస పథకం

- భట్టి విక్రమార్క

- ఈ పథకాన్నికి 12,500 కోట్ల నిధులు
- గిరిజనుల వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వ నిర్ణయం




(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 16:**

ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందనీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు, బుధ వారం నాడు భట్టి ఆధ్వర్యంలో ఈ పథకానికి సంబంధించిన విధి విధానాల ఖరారులో వేగం పెంచాలని మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అడవులను పెంచుతూనే, గిరిజనులకు ఆదాయం సమకూర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు సాగుతోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు,ఈ పథకానికి 12,500 కోట్లు వెచ్చించాలని ప్రాథమికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా భట్టి విక్రమార్క చెప్పారు ,గతంలో ఏ ప్రభుత్వము గిరిజనుల వ్యవసాయ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో ఏకకాలంలోనిధులుకేటాయించలేద ని భట్టి విక్రమార్క తెలిపారు, ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు, ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీకి ఆకర్షితులై జాతీయ,

2 లో..



# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు– కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

## ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల అభివృద్ధికి...

# ప్రత్యేక సాయం అందించండి

(మొదటి పేజీ తరువాయి..)

శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. బుధవారం రోజున సాయంత్రం బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలో రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లను వేర్వేరుగా కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకాన్ని అత్యవసరంగటా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (SASCI) పథకం కింద ఆయా ప్రాంతాలకు నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. బండి సంజయ్ విజప్తిపట్ల గజేంద్రసింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజ్ నాథ్ సింగ్ ను కలిసిన సందర్భంగా సైనిక్ స్కూల్ ఏర్పాటుపై వినతి పత్రం అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణం లేదా సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ పాఠశాల లేని విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక యువత భారత సాయుధ దళాల్లో చేరాలన్న ఆసక్తి గణనీయంగా పెరిగినప్పటికీ, ఈ జిల్లాల్లో సైనిక విద్యకు అవసరమైన అవకాశాలు లేవని చెప్పారు. "సైనిక్ పాఠశాలలు శిష్టాచారంతో, ప్రేరణతో, సేవాభావంతో కూడిన యువతను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సైనిక్ స్కూల్లో చేరిన విద్యార్థులు భవిష్యత్తులో భారత సాయుధ దళాల్లో చేరి గౌరవంగా దేశానికి సేవ చేస్తారు. సిరిసిల్ల లేదా హుస్నాబాద్‌లో ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాయకత్వ శిక్షణ అందే అవకాశం కలుగుతుంది. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో దేశ జాతీయ ఏకతా, దేశభక్తి భావనను పెంపొందించే అవకాశాలున్నాయి"అని పేర్కొన్నారు. కేంద్రం సైనిక స్కూల్ ను మంజూరు చేస్తే భూమి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బండి సంజయ్ వినతిపట్ల సానుకూలంగా స్పందించిన రాజ్ నాథ్ సింగ్ సిరిసిల్ల లేదా హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అవకాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రాష్ట్రాన్ని నిలబెట్టండి.. దేశం నిలబడుతుంది

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళు తున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్– 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ–సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

# తెలంగాణలో రాగల మూడ్రోజులు వర్షాలు

నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది. కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు– ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల ఆవర్తనం.. బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోయింది. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది. గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 16:**

బుదవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను అవుట్ సోర్సింగ్ జిల్లా జేఏసీ సభ్యులు కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడినప్పటికీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయన్నారు. ఉద్యోగులకు అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు బండ శీను. స్వామి రాకేష్ సంతోష్ విజయ్ కుమార్ నరేష్ తదితరులున్నారు



## దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు– ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

(మొదటి పేజీ తరువాయి..)

## సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది.ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ– డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల క్రిటికల్ జోన్‌లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది. ఈ నేపథ్యంలో ఆ క్రిటికల్ జోన్‌లో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటు–బసభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సహాయక చర్యల్లో అపాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ– సూచనలు చేయాల్సి ఉంటుంది.

## జపాన్ చేరుకున్న సిఎం రేవంత్

చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో–ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తొషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు.

## భూ సమస్యలు లేని తెలంగాణే లక్ష్యంగా భూభారతి

రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. నారా యణ్‌పేట జిల్లా మద్దూర్ మండలంలోని కాజాపురం గ్రామంలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్‌ను తానే స్వయంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఆతర్వాత వికారాబాద్ జిల్లా పూడూరు గ్రామంలో జరిగే అవగాహనా సదస్సులో పాల్గొంటానని చెప్పారు. 18వ తేదీన ములుగు జిల్లా వెంకటాపురంలో ఉదయం జరిగే రెవెన్యూ సదస్సులోనూ, తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనూ జరిగే సదస్సులో పాల్గొంటానని మంత్రి పొంగులేటి తెలిపారు.రాష్ట్రంలోని నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్ మండలంతోపాటు , ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో ప్రయోగాత్మకంగా ఈచట్టాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ప్రయోగాత్మకంగా భూభారతిని అమలు చేసే ఈ నాలుగు మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటికి రశీదులను అందజేస్తారు. ఇందుకోసం ఒక ప్రత్యేక ఫార్మేట్ లో తయారుచేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సు ముందురోజే ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది. ఎలాంటి భూసమస్యలు ఉన్నాయి, ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి ఏవిధంగా పరిష్కరించాలి, రానున్న రోజులలో చేపట్టాల్సిన చర్యలు, భూభారతి పోర్టల్‌పై ప్రజాస్పందనను చూసిభవిష్యత్తులో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే విషయంపై చర్యలు తీసు కుంటామన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూముల మినహా ప్రతి దరఖాస్తును మే 1వ తేదీ నుంచి పరిష్కరిస్తామని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు కంప్యూటర్ లో నమోదు చేసి ఆయా సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఒకవైపు నాలుగు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో భూభారతి చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ అవగాహన సదస్సులకు సంబంధించి కలెక్టర్లు ప్రతిరోజూ ప్రతి మండలంలో రెండు కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా కార్యాచరణరూపొందించుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మండల కేంద్రాల్లో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ , సర్వేయర్ తదితర అధికారులతోబృందాలుగా ఏర్పడి సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహనా సదస్సులు పూర్తైన తర్వాత ఆ నాలుగు మండలాలలో నిర్వహించిన మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో నిర్వహిస్తామని వెల్లడించారు.

## సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**

కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది.ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ– మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు– విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు.

## ప్రతిష్ఠాత్మకంగా జల వికాస పథకం



అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు . 5600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా TGREDCO తో 27 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయూ చేసుకున్న ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్లిమి టెడ్కంపెనీ ప్రతినిధులు.. మరియు 15 జిల్లాల్లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం TG REDCO తో 2 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయూ చేసుకున్న జిపిఆర్ఎస్ ఆర్య ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ,మొత్తంగా 29 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ కుదుర్చుకుందని తెలిపారు 2034–35 నాటికి 31,809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ అంచనాకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని భట్టి పేర్కొన్నారు 2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వం.. కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధితో రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,

## కాంగ్రెస్ అగ్ర నేతలపై బీజేపీ వేధింపులు

- మంత్రి పొన్నం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 16:**

కాంగ్రెస్ బలం పెరుగుతుందనే కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడి వేధింపులు ఎక్కువయ్యాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ పై మండిపడ్డారు ,బీజేపీ అంటేనే ఈడి,మోడీ ,ఐటీ దాడులు గా పని చేస్తుందని ఆయన విమర్శించారు, ఎన్నికల తరువాత కాంగ్రెస్ బలం పెరుగుతుండడం, ప్రజల కోసం అనేక ఉద్యమాలు కార్యక్రమాలు చేస్తుండడంతో బీజేపీ మీద వ్యతిరేకత జరుగుతున్న సందర్భంలో మా అధినాయకత్వం అయిన సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ లను నేషనల్ హెరాల్డ్ లో ఈడి పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని మంత్రి పొన్నం ఆరోపించారు ,నేషనల్ హెరాల్డ్ పై ఏమైనా ఉంటే చర్యలుతీసుకోవచ్చు కానీ వేధింపుల కొరకు మాత్రమే ఉపయోగించుకొని హార్స్మెంట్ కోసమే ప్రభుత్వ విధానం నడుస్తుందన్నారు,నరేంద్ర మోదీ కి ఇది మంచిది కాదని ఆయన వ్యాఖ్యానించారు,పార్లమెంట్ లో రాహుల్ గాంధీ కి జవాబు చెప్పలేక దేశ వ్యాప్తంగా బీజేపీ వైఫల్యాల పట్ల కాంగ్రెస్ పోరాటాలు చేస్తుంది మా పార్టీ ఇంకా రెట్టింపు ఉత్సాహంతో బీజేపీ వైఫల్యాల ప్రజా వ్యతిరేకత పై మా పోరాటాలు కొనసాగిస్తామని మంత్రి ప్రభాకర్ తెలిపారు,సోనియా గాంధీ రాహుల్ గాంధీ వెంట దేశం మొత్తం ఉంది ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని వేధిస్తే మంచిది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు, అంబేద్కర్ కి దండ వేసి నివాళులు అర్పించని పార్టీ ప్రముఖులు అంబేద్కర్ దగ్గరకు వస్తే రాజకీయం చేస్తే అంబేద్కర్ మీద ప్రేమ ఎంత ఉందో తెలుసు అని అన్నారు, అంబేద్కరిజం కి వారసులు కాంగ్రెస్ పార్టీ అని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రక్షించేది కాంగ్రెస్ పార్టీ అని మంత్రి గుర్తు చేశారు , మేము రాజ్యాంగ రక్షణ కోసం మాట్లాడుతుంటే ఓర్వలేక బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు .

## కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 16:**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై ఈడీ చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, అలాగే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ఎంపీ, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బిఎస్ ఎన్ ఎల్ భవన్ వరకు నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా ర్యాలీ నిర్వహించి బీజేపీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు,అలాగే నల్ల జెండాలతో భారీ ఎత్తున ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

- చీడపీడులు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక
- అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**

వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిషా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ూషుప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామర్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ÷ఔసి।–ష స।÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

## దేవదాయ శాఖ పరిధిలోని పలు కీలక అంశాలపై మంత్రి సమీక్ష



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 16:**

రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి కొండా సురేఖ రివ్యూ మీటింగ్ నిర్వహించారు ,ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు ఎండోమెంట్ డిపార్టుమెంట్ ఉన్నతాధికారులతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అంశాలపై సుదీర్ఘంగా చర్చ చేశారు. పలు కీలక అంశాలపై మంత్రి సమగ్ర వివరాలు అధికారులను అడిగితెలుసు కున్నారు.దేవాదాయ శాఖ భూములు న్యాయ సంబంధిత వివాదాల్లో ఉన్న వాటి వివరాలు మంత్రి అడగ్గా..ఎండోమెంట్ శాఖ ఉన్నతాధికారులు వివరాలు మంత్రి కి అందజేశారు.కోర్టు కేసుల్లో ఉన్నవాటికి పరిష్కారం దిశగా ముందుకు వెళ్ళాలని మంత్రి సురేఖ ఆదేశించారు. ఇందుకు సంబంధించిన అంశంపై ఒక దఫా మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లోని సేవలను డిజిటలైజ్ చేసేందుకు సంబంధించిన అంశాలపై అధికారుల నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సాంకేతికత ఉపయోగించుకోని దేవాలయాల్లో సేవలను పారదర్శకంగా ఎలా చేయాలన్న దానిపై సుదీర్ఘంగా మంత్రి అధికారులను కసరత్తు చేయాలని ఆదేశం ఇచ్చారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కృష్ణవేణి తదితర ఉన్నాధికారులు పాల్గొన్నారు.



## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**కాంగ్రెస్ పర్యావరణ విధ్వంసాన్ని గుర్తించిన ధర్మాసనం**

**మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి**

**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు–. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ– తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ–కి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లు–గా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేసిన
విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల బిల్లును
పార్లమెంట్‌లో ఆమోదించి 9వ షెడ్యూలులో చేర్చాలని
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
ఆధ్వర్యంలో
బీసీల
మహాధర్నా
తేది: 18-04-2025
ఉ॥ 10.00 గం॥ల నుండి
వేదిక: ఇందిరాపార్క్ ధర్నాచౌక్, హైదరాబాద్
మేకపోతుల నరేందర్ గౌడ్
రాష్ట్ర అధ్యక్షులు | తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం
9849983139

# సంపాదకీయం..

## చైనా తెగువను చూసి నేర్చుకోవాలి !

అమెరికా ఆశలు గల్లంతవుతున్నాయి. అక్కడికి వెళ్లి ఉద్యోగాలు చేస్తామన్న భరోసా లేకుండా పోయింది. మనం అమెరికాతో ఎంత సన్నిహితంగా ఉన్నా ట్రంప్ మాత్రం మనలను శత్రువులుగానే చూస్తున్నారు. విదేశాల్లో సైతం మాంద్యం ఆవరించింది. ట్రంప్ సుంకాల పుణ్యమా అని అమెరికాతో పాటు ప్రపంచంలో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం దాడి చేస్తోంది. ట్రంప్‌ను ఎదుర్కోవడంలో చైనా చూపిన తెగువ అభినందనీయం. అలాంటి ధైర్యం మనం చేయలేకపోతున్నాం. చైనా ప్రభుత్వం ఎగుమతుల కోసం కొత్త నియంత్రణ వ్యవస్థ, విధానాలను రూపొందిస్తోందని, కార్ల నుంచి క్షిపణుల దాకా అన్నింటి తయారీకి అవసరమయ్యే అయస్కాంతాల ఎగుమతుల్ని నిలిపేసినట్లు, అనేక చైనా ఓడరేవుల్లో షిప్‌మెంట్స్ ఉన్నట్లు ది న్యూయార్క్ టైమ్స్ నివేదిక తెలిపింది. నివేదికల ప్రకారం, కొత్త నియంత్రణ వ్యవస్థ అమలు లోకి వచ్చిన తర్వాత అమెరికన్ మిలిటరీ కాంట్రాక్టర్లతో సహా అన్ని కంపెనీలకు వస్తువులు చేరకుండా శాశ్వతంగా నిరోధించవచ్చని తెలుస్తోంది. అమెరికా చాలా వరకు చైనా దిగుమతుల పై ఆధారపడింది. దీంతో చైనా ట్రంప్ సుంకాలకు ప్రతీకారం తీర్చుకోవడం ప్రారంభించింది. చైనా ప్రపంచంలోనే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌లో దాదాపుగా 90 శాతం ఉత్పత్తిని కలిగి ఉంది. ఇది రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు,ఎనర్జీ అండ్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల్లో ఉపయోగిస్తారు. రేర్ ఎర్త్ మూలకాల్లో 17ఉన్నాయి. సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, యట్రియం సంబంధిత వస్తువులతో సహా ఏడు వర్గాల మధ్యస్థ, భారీ అరుదైన ఎర్త్‌లను ఎగుమతి నియంత్రణ జాబితాలో ఉంచారు. ట్రంప్ సుంకాలు విధించానే చైనా బెంబేలెత్తి పోలేదు. ధీటుగా ప్రతీకార సుంకాలు విధించింది. అమెరికాకు అవసరమైన అనేక వస్తువుల ఎగుమతులను నిషేధించింది. దీంతో ఇప్పుడు ట్రంప్ గిలగిల కొట్టుకుంటున్నాడు. అలాంటి ధైర్యం మనం కూడా చేయాలి. కీలెరిగి వాత పెట్టాలి. ట్రంప్ బెదిరింపులకు లొంగకుండా దౌత్యపరంగా హెచ్చరికలు చేయాలి. మనదేశం నుంచి కూడా అనేక రకాల వస్తువులను అమెరికా కొనుగోలు చేస్తోంది. అందులో అత్యంత ముఖ్యమైనవేవో ఉంటాయి. వాటి విషయంలో మనం కూడా చైనా లాగా మంకుపట్టాలి. అప్పుడు ట్రంప్ దిగివస్తాడు. అక్కడి భారతీయులకు కూడా ఇది ముఖ్యం. ఎందుకంటే దేశంలో ఇప్పటికే ఆహార ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. అమెరికా సుంకాలు విధిస్తే మన విదేశీ మారక నిల్వలు పడిపోతాయి. ఇప్పటికే దేశీయంగా మన యువత నిరుద్యోగం ఎదుర్కొంటోంది. ఎలాగూ అమెరికాలో ఉద్యోగావకాశాలు తగ్గాయి. యూరప్ దేశాల్లోనూ ఇదే దుస్థితి ఉంది. మనతిండి మనం తింటూ..మన పనులను మనం చేసుకుంటే స్వయం శక్తిని అవలంబించుకోవాలి. అదేపనిగా అమెరికా లాంటి దేశాలపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశంలో ప్రస్తుత పరిస్థితులును చర్చించాలి. ఆర్థికంగా అనేక విషయాలు చర్చించాల్సి ఉంది. ప్రధానంగా పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. జిఎస్టీ పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. నిరుద్యోగం ఇంతని చెప్పడానికి లేదు. ఉద్యోగాల కల్పన, ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు అసలు లేకుండా పోయాయి. యువత సర్టిఫికెట్లు పట్టుకుని విదేశాలకు చెక్కేస్తున్నారు. ఈ దేశంలో బతకలేమని కూలీలు గల్ఫ్ దేశాలకు వెళుతున్నారు. రైతులకు మద్దతు ధరలు ధైర్యం దక్కడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు మొదలు నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. గృహసంబంధ సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కుని బతికే అవకాశం లేకుండా చేశారు. బ్ఆయంకుల రుణాలు కూడా తీల్చి పిప్పి చేస్తున్నాయి. కేవలం ప్రభుత్వం కట్టించే ఇళ్లపై ఆధారపడేలా చేస్తున్నారు. ఇదంతా కూడా అభివృద్ధికి నమూనా ఎలా అవుతుందన్నది చర్చించాలి. ప్రధాని మోడీ చెబుతున్న వికసిత్ భారత్ కళ్లముందే వెక్కిరిస్తోంది. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. అమ్మాయిలు చదువుకునే పరిస్థితి లేదు. వారికి కనీస రక్షణా లేదు. కనీసం బాలికా విద్యకు అవసరమైన రుణాలకు కూడా వెసలుబాటు లేదు. వ్యవసాయాన్ని సాంకేతికతను జోడించడంతో దేశీయంగా ఉపాధి రంగాన్ని పరుగులు పెట్టించాలి. నిజానికి వ్యవసాయ రంగం అతిపెద్ద పరిశ్రమగా పాలకులు గుర్తించడం లేదు. దీనిని గుర్తించి అనుబంధ పరిశ్రమలు చేపడితే దేశంలో సగం నిరుద్యోగం పోతుంది. అలాగే దేశీయంగా పంటలకు ప్రాధాన్యం పెరుగుతుంది. నగదు రహిత ఆరోగ్య సేవలు పొందే విధంగా బీమా పథకం అమలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో అన్ని పరీక్షలు, మందులు ఉచితంగా అందించే స్థాయికి వైద్యరంగం బలపడాలి. మహిళలు, యువత, నిరుపేదలు, రైతులు సంక్షేమమే లక్ష్యంగా దేశంలో విధానాలు మారాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. దేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని బిజెపి చేసిన హామీలు అమలు చేసుకోవడానికిదే సరైన తరుణం. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు మద్దతుగా ముద్ర రుణాలను సరళీకరించాలి. ఈ క్రమంలో వ్యవసాయ ఎగుమతులు పెంచుకోవాలి. మనవద్ద పండుతున్న మిర్చి, పత్తి, పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలను ప్రపంచ దేశాలకు విరివిగా ఎగుమతి చేయడం ద్వారా ఆదాయాలను సమకూర్చు కోవాలి. ఇటీవల ఆక్వా ఎగగుమతులపై ట్రంప్ ప్రభావం పడింది. దానిపై దృష్టి సారించాలి. చైనా లాగా మానవవనరులను ఉపయోగించి వస్తూత్పత్తిని పెంచుకోవాలి. ప్రపంచ దేశాలపై ఆధారపడే విధానం పోవాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలోపతేం కాగలదు. నిరుద్యోగం సమిసి పోగలదు. చైనా తరహాలో కఠినంగా సాగితేనే ఇది సాధ్యమని గుర్తించాలి.

# ట్రంప్ సుంకాల ప్రభావంపై ఆలోచించాలి

- దేశీయంగా సన్నద్ధతను సంతరించాలి
- మేధావులు,రాజకీయ, ఆర్థికవేత్తలతో చర్చించాలి




**న్యూఢిల్లీ,ఏప్రిల్16( వెలుతురు):**
ట్రంప్ అమెరికా అధ్యక్షుడయ్యాక మన పరిస్థితి ఎలా ఉందో బేరీజు వేసుకునే సమయం వచ్చింది. నిరుద్యోగ భారతాన్ని ఇంకెంతో కాలం నెట్టుకు రావడం సాధ్యం కాదని మోడీ గుర్తించాలి. ఈ క్రమంలో అమెరికా ప్రభావంపై దేశీయంగా చర్చించాలి. మేధావులు, ఆర్థికవేత్తలు, విదేశీ నిపుణలతో పాటు రాజకీయనేతలో వరుసగా చర్చలు చేయాలి. ఇందులో సిగ్గుపడాల్సిన పనిలేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం కూడా సరికాదు. పదేళ్ల పదవీ కాలంలో నిరుద్యోగులను అగాధంలోకి నెట్టిన మోడీ బృందానికి సహజంగానే విమర్శలను జీర్ణించుకునే స్థాయి లేదు. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా.. గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు.సత్యాలను కూడా అంగీకరించలేని స్థితికి ఆ పార్టీ చేరింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్న తీరు సరికాదు. చంద్రబాబు లాంటి వారు ఇప్పటికైనా స్పందించాలి. మోడీ విధానాలకు తందానా అనకుండా అంతర్గగత చర్చలకు పట్టుబట్టాలి. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోవడం మానుకోవాలి. ఆర్థిక ఉపద్రవం ముంచుకు వస్తున్న వేళ జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. దేశంలో నిరుద్యోగం 46 ఏళ్ల గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడం తప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. జిఎస్టీ లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు ప్రస్తుత విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోవడం లేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. వ్యవసాయానుబంధ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని రూపుమాపకుండా ఉపన్యాసాలతో కాలం వెళ్ల దీసారు. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టిన మోదీ వైఫల్యాన్ని కాలంగడుపుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది.

దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. నల్లధనాన్ని తవ్వితీయ డమనే ప్రకటిత లక్ష్యాన్ని సాధించకపోగా, నలుపును తెల్లగా మార్చి, చక్కగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనిని గుర్తించి పన్నులను హేతుబద్దీ కరించాలి. పోపుల డబ్బాలో కూడబెట్టుకున్న దానికి సైతం జిఎస్టీ కట్టే దరిద్రం దాపురించింది. అధికారం లోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. ఆర్థిక వ్యవస్థ నాశనం చేసి ఇప్పుడు ఆత్మనిర్భర భారత్ జపం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. గత 45 ఏళ్లలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి దాపురించలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నా అది అసమతుల్యంగా ఉండడం వల్ల తగినన్ని ఉద్యోగాల సృష్టి జరగక లక్షలాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఎప్పుడూ లేనంత నిరుద్యోగం ఇప్పుడు ఉన్నదనీ, కోట్లాది ఉద్యోగాలు సృష్టిస్తామన్న మోదీ హామీ అమలు కాలేదు. ఈ క్రమంలో అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో విస్తృత చర్చ జరగాల్సి ఉంది.

# చురుకుగా ధాన్యం కొనుగోళ్లు

### ఊపిరిపీల్చుకుంటున్న రైతులు

## జిల్లాల్లో పక్కాగా ధాన్యం సేకరణ



**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**
ధాన్యం కొనుగోళ్లపై విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రాష్ట్రప్రభుత్వం తిప్పికొట్టడమే గాకుండా గణాంకాలతో ధాన్యం సేకరణపై స్పష్టతను ఇచ్చింది. గతంలో లాగా ప్రచార హడావిడి చేయడం లేదు. కెసిఆర్ హయాంలో ఊరూరా కొనుగోళ్లు అంటూ ఊదరగొట్టినా కొనుగోళ్లు అంతంతమాత్రమే. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు. పౌరసరఫరాలశాఖ ధాన్యం సేకరణ దిశగా చురుకుగా ఏర్పాట్లు మొదలుపెట్టింది. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో అధికారులు రంగం సిద్దం చేశారు. గతంలో కెసిఆర్ పాలర పాలనలో కేంద్రంతో వివాదం ఏర్పడడంతో పాటు కొనుగోళ్ల వ్యవహారమంతా గందరగోళంగా మారడంతో ధాన్యం రైతులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఎట్టకేలకు రేవంత్ ప్రభుత్వం కొనుగోళ్లను ప్రారంభించామని, మద్దతు ధరలకే కొంటామని ప్రకటించడమే కాకుండా ఆ దిశగా యంత్రాంగమంతా ఏర్పాట్లు చేయాలంటూ ఆదేశించింది. దీంతో అధికారులు ఇప్పటికే రూపొందించిన ప్రణాళిక ఆధారంగా ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఈ మేరకు పలు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ సాఫీగా సాగుతోంది. మరోవారం రోజుల్లోగా కోతలు మొదలుకానుండడమే కాకుండా ధాన్యమంతా చేతికి అంద బోతోంది. ప్రస్తుతం కొనుగోలు చేసే ధాన్యాన్ని నిల్వ వ్యవహారం కూడా అధికారులకు కత్తిమీద సాములా మారబోతోందం టున్నారు. కాగా సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమంగా జిల్లాలోకి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీసారి ధాన్యాన్ని ఉంచేందుకు అవసరమయ్యే గోనే సంచుల కొరత తీవ్రమవుతున్న సంగతి తెలిసిందే. పంట కొనుగోలుకు అనుగుణంగా గోనెసంచులు అందుబాటులో లేకపోతుండడం ఇబ్బందులకు కారణమవుతోంది. కొనుగోళ్ళు ప్రారంభమైన కొద్దిరోజులకే గోనెసంచుల నిల్వలు అయిపోతున్న కారణంగా అధికారులు ఈ సంచుల కోసం నానా తంటాలు పడుతున్నారు. కాగా గోనే సంచులు సైతం బహిరంగ మార్కెట్‌లో అందుబాటులో ఉండడం లేదు. ప్రస్తుతం గోనే సంచుల వినియోగం కూడా తగ్గుముఖం పట్టడంతో వీటి ఉత్పత్తి పెద్దగా జరగడం లేదంటున్నారు. కేవలం ధాన్యంకోసం మాత్రం గోనె సంచుల అవసరం ఏర్పడుతోంది. ప్రతీఏటా పంటలను నిల్వ చేసేందుకు అవసరమయ్యే గిడ్డంగుల సౌకర్యం కొరతగా మారుతోంది. పంటల నిల్వ సామర్థ్యానికి అనుగుణంగా గిడ్డంగులు అందు బాటులో లేకపోతుండడం ఇక్కట్లకు కారణమవు తోందంటున్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత అధికారులు అందుకు సన్నద్ధమవుతున్నారు. పూర్తిస్థాయిలో వరికోతలు ప్రారంభం కాకముందే సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# ధాన్యం సేకరణలో పొరుగు కూలీలు

- ఏటా తరలివస్తున్న వేలాదిమంది



**నిజామాబాద్,ఏప్రిల్ 16( వెలుతురు):**
జిల్లాలో ధాన్యం సేకరణకు రెండు నెలల సమయం పట్టనుంది. ప్రతి సీజన్‌లో నెలరోజుల ముందుగానే కొనుగోలుపై నిర్ణయం తీసుకుని ఏర్పాట్లు చేసేవారు. ధాన్యం కేంద్రాల గుర్తింపుతో పాటు మౌలిక వసతులను అన్ని గ్రామాల పరిధిలో సమకూర్చేవారు. కొనుగోలుకు అవసరమైన గన్ని బ్యాగులు ముందే సిద్ధం చేసి ధాన్యం సేకరించేవారు. వెంట వెంటనే వాహనాలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించేవారు. ధాన్యం సేకరణలో కూలీలు కూడా బాగా అవసరం ఉంది. ధాన్యం సేకరణ కోసం సుమారు 12వేల మంది కూలీల అవసరం ఉంటుందని అంచనా. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే ధాన్యం తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొనుగోలు కు అవసరమైన గన్నిబ్యాగులు, కూలీలు, వాహనాలపై దృష్టిపెట్టి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలు వచ్చి పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ సమయంలో బీహార్, మహారాష్ట్ర నుంచి కూలీలను రప్పించి ధాన్యం సేకరిస్తున్నారు. ఈ దఫా కూడా సహకార సొసైటీల ద్వారానే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ తర్వాత తరలించేందుకు వాహనాల అవసరం ఎక్కువగా ఉంది. అలాగే లారీలను అందుబాటులో ఉంచాలని కోరారు. వారి నుంచి లారీల వివరాలను కూడా తీసుకున్నారు. ఇవి సరిపోకపోతే గ్రామాల పరిధిలో ట్రాక్టర్‌లు, డీసీఎంలకు అవకాశం ఇచ్చి ధాన్యం తరలించాలని నిర్ణయించారు. తరలింపునకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల వాహనాలను కూడా అవసరమైతే వినియోగించుకునేందుకు సిద్ధమవు తున్నారు. యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పనులు కొనసాగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం సేకరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కువ గ్రామాల్లో రైతులు వరి కోతలు మొదలుపెట్టినందున కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగానే ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ఏర్పాట్లు చేసి కొనుగోలు ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. సమయం తక్కువగా ఉన్న ఏ ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరిగేవిధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినందున మొదట కొన్ని రోజులు చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన వాటిని పరిష్కరించుకుంటూ ధాన్యం సేకరణ పూర్తిచేస్తామని వారు తెలిపారు. సమయం తక్కువ ఇచ్చిన గన్నిబ్యాగులు, ఇతర ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

## రోడ్లపై చెత్త వేస్తే చర్యలు తప్పవు...

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి ఏప్రిల్ 16 వెలుతురు:**
ఎవరైనా చెత్త చెదారాలను రోడ్లపై వేస్తే చర్యలు తప్పవని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో రోడ్లపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి జి.ఎచ్.ఎం.సి అధికారులతో ఆయన కలసి జరిమానా విధించి, మరల చెత్తను రోడ్లపై వేయకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తను వీధుల్లోనూ, కాలువలోను, చెరువుల్లోనూ, రోడ్లమీద వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. కొంతమంది ఆటోలలో వచ్చి ఇక్కడ చెత్తను వేస్తున్నట్లు గుర్తించామని వారికి కూడా జరిమానా వేస్తామని అన్నారు. పారిశుధ్య కార్మికులకు సహకరించి, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని రోగాల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, మోజెస్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాహనాల వేలం

- ఎక్సైజ్ సీఐ ధన్వత్ రెడ్డి

**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 16:**
రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ రకాల కేసులలో పట్టుబడ్డ 6 వాహనాలను గురు వారం నాడు వేలం వేయనున్నట్లుగా హయత్ నగర్ ఎక్సైజ్ సీఐ ధన్వంత్ రెడ్డి వెల్లడించారు ,1 - జీప్, 1-కార్, 1-ఆటో, 1- స్కూటర్, 2 - మోటర్ సైకిల్లను చట్ట ప్రకారం నిబంధనల మేరకు 17.04.2025 నాడు వేలం వేయడం జరుగుతుందని, తగిన సమాచారం కోసం 8712658743 ఫోన్ ద్వారా గానీ, లేదా నేరుగా గానీ సంప్రదించగలరని హయత్ నగర్ ఎక్సైజ్ సి.ఐ. ధనవంత్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసిన బిజెపి నేతలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 16 :**
కాంగ్రెస్ ప్రభుత్వం సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికలలో అమలు కాని హామీలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పదిహేను నెలలు కావస్తున్న ఇంతవరకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయినందున, చేయూత పింఛను 2000 నుండి 4000 చేస్తామని హామీ ఇచ్చి, మరియు మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటిలోనే ఒక మహిళకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయడం లేదు భారతీయ జనతా పార్టీ, చౌటుప్పల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 9, 10 వ వార్డులలో చౌటుప్పల్ హైస్కూల్ సమీపములో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగినది తీసుకున్న వినతి పత్రాలను స్థానిక ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ కు పంపించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో బిజేపి మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ మాట్లాడుతూ దొంగ హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరుపుతున్నాము ప్రజలనుండి మంచి స్పందన రావడం ఆనందదాయకం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, ప్రధాన కార్యదర్శి వనం ధనుంజయ్యా, గోషిక పురుషోత్తం, ముత్యాల బూపాల్ రెడ్డి, తడక సురేఖ, గోషిక నీరజ, బడుగు కృష్ణ, గోషిక ధనుంజయ, గోషిక భావనారుషి, పందుల స్వామి , గోషిక నరహరి, గంజి నాగరాజు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వరంగల్ సభ విజయమే మన లక్ష్యం

- బీఆర్ఎస్ యువత పాదయాత్రకు సంఘీభావం
- విద్యార్థి విభాగం, యువజన శక్తి చేపట్టిన యాత్రలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 16 :**
మండల కేంద్రంలో బుధవారం రోజున టిఆర్ఎస్ పార్టీ ఏప్రిల్ నెల 27వ తేదీన వరంగల్ లో జరగబోయే BRS సిల్వర్ జూబ్లీ బహిరంగ సభ విజయవంతం కావాలని కోరుతూ, BRS విద్యార్థి విభాగం చేపట్టిన పాదయాత్ర ప్రజల్లో విశేష స్పందన పొందుతోంది ఈ యాత్రకు సంఘీభావం తెలియజేస్తూ, చౌటుప్పల్ BRS మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్ పాల్గొనీ మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఓ యువశక్తి సందేశం రాష్ట్రం కోసం, నాయకత్వం కోసం, ప్రజల భవిష్యత్ కోసం యువత చూపుతున్న అంకితభావం అభినందనీయం KCR గారి నాయకత్వం లో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రయాణాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిది. అందుకే వరంగల్ సభను ఘనంగా జరిపేందుకు ప్రతి కార్యకర్త ఒక్క అడుగు వేయాలి అన్నారు.

# ప్రకృతి వాతావరణం మానసిక ఆనందం ఆరోగ్యం

- సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్
- ఎల్ బి కే షార్ట్ ఫిలిం యాక్షన్ గ్రూఫ్ రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 16**
పకృతి శోభ నీవ్వడమే గాక చూపరులను ఎంతో ఆకట్టుకొని మనసును ఉల్లాసపరుస్తుందని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు ఎల్ బి కే షార్ట్ ఫిలిం యాక్షన్ గ్రూప్ రవీందర్ యాదవ్ బ్లాక్



బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత సభ్యుల ఆధ్వర్యంలో ఏర్వగూడ గ్రామంలోని జంగన్న పంట పొలాల మధ్యన వన భోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనం కలుషితమైన వాతావరణంతో విసుగెత్తిపోతున్న పకృతి ప్రేమికులకుచ్చని పంట పొలాల్లో పక్షులు కనువిందు చేస్తాయని అన్నారు. పూర్వకాలంలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉండేవారని ప్రస్తుతం ఉన్న పకృతి ప్రేమికులు కార్యసాధకులు సమాజానికి ఏదో చేయాలనుకున్న సంకల్పం ఉన్నవాళ్లు ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వారికి మంచి ఆలోచనలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి , శ్రీశైలం యాదవ్, మహమ్మద్ గౌస్ బాషా , మహమ్మద్ ఇలియాస్, ఉష, పరమేష్, శివ, భవిత భవ్య భవిత, ధనరాజ్, దత్తు, ముత్యం రాజేష్ గౌడ్, సంజీవ, శివారెడ్డి, పర్వేద రవి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకంతో బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయి

- మధుయాష్కి గౌడ్

**వెలుతురు, హయత్ నగర్,ఏప్రిల్ 16:**
హయత్ నగర్ లో రేషన్ షాపును సందర్శించి సన్న బియ్యం పంపిణీ పరిశీలించిన మధుయాష్కి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకం తో బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయని, అందుకే ఆ పార్టీ నాయకుడు హరీష్ రావు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. హయత్ నగర్ పాత గ్రామంలోనీ రేషన్ షాపును మధుయాష్కీ బుధవారం నాడు సందర్శించారు. సన్న బియ్యం అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసు కున్నారు. వారంతా కూడా సన్న బియ్యాన్ని ప్రభుత్వ అంది స్తుండడంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారని మధు యాష్కీ తెలిపారు,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుంటే ఓర్వలేక నూకలు వస్తున్నాయంటూ బీఆర్ ఎస్ నాయకులు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు,టిఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయని కనుకనే బీఆర్ఎస్ పార్టీగా పేరు మార్చుకున్నారని, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి కూడా నూకలు చెల్లాయని మధు యాష్కీ ఎద్దేవా



చేశారు.పేదలకు సన్న బియ్యం అందజేయడం నా కల అని సీఎం రేవంత్ రెడ్డి అందిస్తుంటే ఓర్వలేక బీఆర్ ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని వందల కోట్లు అయినా సరే సన్న బియ్యం అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు.మిస్టర్ హరీష్ రావు.సన్న బియ్యం పథకంతో నీ పార్టీకి నూకలు చెల్లుతున్నాయని అడ్డగోలుగా అబద్ధాలు చెబుతున్నావని మధు యాష్కీ విమర్శించారు. ప్లాస్టిక్ బియ్యం ,నూకలు అంటూ అబద్ధాలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఎక్కడైనా నూకలు కనపడుతున్నాయా..? వచ్చి చూడాలని సూచించారు. సన్నగా ఉన్నావ్ కదా హరీష్ రావు.. ప్రేమిస్తున్న సన్న బియ్యం మంచిగా తిను అని మధు యాష్కీ సూచించారు.ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ ప్రభుత్వం మంచి పని చేసినప్పుడు సమర్ధించాలని సూచించారు.సన్న బియ్యం పథకంతో నిరుపేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని మధు యాష్కీ తెలిపారు,పేదలు సంతోషంగా ఉండాలన్నదే రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ లు కోరుకుంటున్నారని చెప్పారు ఎన్ని కోట్లు ఖర్చు అయిన సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందిస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి , హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ ,శ్రీపాల్ రెడ్డి, మహిళా నాయకురాలు అక్కెనపల్లి రాజేశ్వరి, వసంత, గణేష్ నాయక్, కోటగిరి శ్రీనివాస్, దుర్గారెడ్డి, దాము మహేందర్ యాదవ్, ఓరుగంటి నరేష్, బండి గారి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు,


## భువనగిరి లో జరిగిన దిశ సమావేశం

- ఎంపీ చామల

**వెలుతురు,యాదాద్రి భువనగిరి ,ఏప్రిల్ 16:**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశ మీటింగ్ కు హాజరైన జిల్లా అభివృద్ధి సమన్వయ




మరియు పర్యవేక్షణ కమిటి(దిశ) చైర్మన్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు, ఈ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలం మొదలవుతుంది కాబట్టి నీటి సమస్య రాకుండా చూడాలని,పలు అభివృద్ధి అంశాలపై కులంకషంగా చర్చించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు ,అలాగే జిల్లాలో ఉన్న ఉపాధి హామీ పని దినాలను పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తానని ఎంపీ తెలిపారు, నేషనల్ హైవే అథారిటీ కి జిల్లాలో పెండింగ్లో ఉన్న పలు రోడ్డు అండర్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు, ఈ కార్య క్రమంలో పాల్గొన్న భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా లలో జరిగిన అభివృద్ధి పనులు మరియు వాటి నిర్వహణ గురించి తెలిపారు, ఈ సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటి(దిశ) సమావేశంలో దిశ కమిటీ మెంబర్లు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీవో మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు,



## వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 16 :**
మండలంలోని వివిధ గ్రామాలలోని ఎస్ లింగోటం, నేలపట్ల, మందోళ గూడెం, మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండా లో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజు చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చింతల దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో హరికృష్ణ, ఏఈఓ నాగరాజు, ఏపీ నాయక్, ఉప్పు భద్రయ్య చెన్నగోని అంజయ్య గౌడ్,వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు, ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి, ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, నాయకులు, కాసర్ల, శ్రీనివాస్ రెడ్డి, పాశం సంజయ్ బాబు,అర్ధ వెంకట్ రెడ్డి, గోపబోయిన మహేష్ యాదవ్,తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు








### రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యునిగా వర్రె వెంకటేశ్వర్లు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 16:**
ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వర్రె వెంకటేశ్వర్లు ను రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యునిగా నియమిస్తు జీవో నెంబర్ 315 ను విడుదల చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో సమాచార హక్కుశాఖ కమిషనర్ గా, ప్రధాన కమిషనర్ గా సమర్థవంతంగా పనిచేశారని అన్నారు.అతని సమర్ధతను గుర్తించి సభ్యునిగా నియమించారని అన్నారు.



# నష్టపోయిన నీర్నెంల గ్రామ రైతులను ఆదుకోవాలి

- జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీల చేయాలి
- పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30000 రూపాయలు అందివ్వాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 16**

నీర్నెంల గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను పంటలను వెంటనే ఆదుకోవాలని,జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం- సిపిఎం ఆధ్వర్యంలో వడగండ్ల వర్షంతో ధ్వంసమైన వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి కోతకొచ్చిన వరి పంట నిన్న నీర్నెంల గ్రామంలో ఏకదాటిగా కురిసిన వడగాండ్ల వానకు సుమారుగా 250 ఎకరాల వరిపంట నష్టం జరగగా పెట్టిన అప్పు చేసి పెట్టుబడులకు పెట్టి ఇప్పుడు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం నీర్నెంల గ్రామంలో పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 30వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్,జిల్లా కమిటి సభ్యులు బలగూరి అంజయ్య,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్తదితర నాయకులు పాల్గొనగా పంట నష్టపోయిన రైతులు బంద జగన్మోహన్ రెడ్డి,కడారి వెంకన్న, బోయిని రామచంద్రం, మునుగోటి అంతయ్య, కొత్త రామచంద్రం, బోయిని మాధవి, ఆవుల అశోక్, ఆవుల అంజయ్య, కొత్త ఉపేందర్, ఆవుల మల్లేష్, చల్లమళ్ళ యాదయ్య, ముత్యాల నర్సింహా, ఆవుల లక్ష్మినారాయణ, కొత్త గణేష్, కొత్త సత్తయ్య, ఆవుల యాదయ్య, ఆవుల మురళి, సర్పి ఎల్లయ్య, సర్పి వెంకటయ్య తదితర రైతుల వరి పంట నష్టపోయింది అని తెలిపారు.

# పాలక ప్రభుత్వాలు ఉపాధి కల్పనలో విఫలమయ్యాయి

## ఉపాధి లేక యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు

## గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 16**

యాదాద్రి జిల్లా వ్యాప్తంగా టాక్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పై అదేవిధంగా ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు



నిరుద్యోగాన్ని రూపుమాపాలని ఏడు రోజులపాటు సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర రెండవ రోజు మంగళవారం రామన్నపేట మండలం యెల్లంకి గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ, అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయిని నివారించడంలో, ఆన్లైన్ బెట్టింగులను రద్దు చేయడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, చిన్న చూపు చూస్తున్నారు. అని అప్పుడప్పుడు నివారణ చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని, వారు అన్నారు. అనేక మంది యువత ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగులకు డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని కుటుంబాలకు భారంగా మారుతున్నారని ప్రభుత్వాలు చేయవలసిన పనిని డివైఎఫ్ఐ చేస్తుందని వారు అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు కూడా గంజాయి డ్రగ్స్ పాకిందని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టి డ్రగ్స్ గంజాయిని నిర్మూలన కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. డ్రగ్స్ ,గంజాయి నిర్మూలనకు ప్రభుత్వాలు నిరంతర అవగాహన సదస్సులు దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనేక మంది నిరుద్యోగులు గ్రామాలలో ఉపాధి అవకాశాలు లేక ఉంటున్నారని వారికి ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో చెడు అలవాటులకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారు అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు రోజుల పాటు సాగుతున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ డివైఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి కవిడే సురేష్, , జిల్లా కమిటీ సభ్యులు, దుబ్బాక జగన్, శానగొండ రాము,ఎండి సోహెల్ , బందారు శ్రవణ్, జోకు మహేష్, రామన్నపేట మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కర్రె సంతోష్, కన్నబోయిన రాజలింగం , తాటిపాముల మహేష్, తాటిపాముల గిరి, బండ్ల పవన్ కళ్యాణ్, తాటిపాముల ఉదయ్, తాటిపాముల నవీన్, తాటిపాముల చిన్న నవీన్, కన్నబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాచాల ఎఫెక్ట్...జూరాల నుంచి రైతులకు నీరు విడుదల

**ఆత్మకూర్ వెలుతురు ఏప్రిల్ 16:**



జూరాల నుంచి పంట పొలాలకు సాగునీరు విడుదల చేయకుంటే ఈ నెల 17న (గురువారం) రైతులతో కలిసి దీక్ష చేస్తానని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రకటించడంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం హుటాహుటిన నీటిని విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే జూరాల ఎడమ కాలువ నుంచి సాగునీరు విడుదల కాకపోవడంతో.. దాదాపుగా 65 వేల ఎకరాలలో సాగు చేసినా పంట పొలాలు ఎండిపోయే పరిస్థితికి ఏర్పడింది. మంగళవారం జూరాల వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళన



నిర్వహించినా అధికారులు స్పందించకపోవడంతో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ రాచాల యుగంధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన బుధవారం జూరాలకు చేరుకొని రైతులతో మాట్లాడి ఆత్మకూరు రోడ్డు భవనాల అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు. వర్షాలు పుష్కలంగా కురిశాయి, వరదలు పెద్ద ఎత్తున వచ్చాయి.. నీటిని చెరువులు, కుంటలలో నిలువ చేసుకోవడంలో ఎక్కడ పొరపాట్లు జరిగాయి..? రైతులు ఆందోళన చేస్తుంటే ఈ ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారు అంటూ యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి, ఎమ్మెల్యేలు కర్ణాటక ముఖ్యమంత్రితో మాట్లాడితే జూరాలకు నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయడానికి అంగీకరించారని మీడియాకు చెప్పారు. కానీ ఇప్పటివరకు కర్ణాటక ప్రభుత్వం కేవలం ఒక టీఎంసీ నీటిని విడుదల చేయగా.. జూరాలకు చేరింది అర టీఎంసీ మాత్రమే అని యుగంధర్ గౌడ్ తెలిపారు. పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు అందక రైతులు ఆందోళన చేస్తుంటే., ప్రజా ప్రతినిధులు సంబరాలు జరుపుకుంటూ, పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. బుదవారం సాయంత్రం వరకు జూరాల నుంచి సాగునీటిని విడుదల చేయకుంటే ఈనెల 17న జూరాల వద్ద రైతులతో కలిసి దీక్ష చేపడతానని, నీటిని వదిలేవరకు అక్కడే కూర్చుంటానని ఆయన హెచ్చరించారు. రాచాల యుగంధర్ గౌడ్ ప్రకటనతో స్పందించిన ఎమ్మెల్యే మరియు అధికారులు హుటాహుటిన జూరాల చేరుకుని నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మ్యాదరి రాజు, రైతులు విజయ్ శ్రీను, తిరుపతయ్య, వెంకటయ్య, గుంటిపల్లి రాములు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ డివిజన్ లోని విటల్ బాడీ లో ఉన్న మట్టి గొప్పలను మరియు చెత్తను తీయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 16:

# రేపు రైల్వే మ్యూజియంలోకి ఉచిత ప్రవేశం...

**వెలుతురు,హైదరాబాద్ 16ఏప్రిల్:**

రైల్వే ప్రాచీన వారసత్వాన్ని విద్యా ర్థులకు, ప్రయాణికులకు తెలియ జేయడానికి రైల్వే సంస్థ కృషి చే స్తుందని కాచిగూడ రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ అన్నారు. బుధ వారం కార్యాలయంలో డైరెక్టర్ బాలాజీ మాట్లాడుతూ.. ఈనెల 18వ తేదీ శుక్రవారం నగరంలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులు, రైల్వే ప్రయాణికులు కాచిగూడ రై ల్వే స్టేషన్ లోని ప్రాచీన వారసత్వ మ్యూజియం సందర్శనకు ఉచితం గా ప్రవేశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మ్యూజియంలో 1916 నుంచి రైల్వేలో ఉన్న రైల్వే ఇంజిన్లు, స్టీమ్ ఇంజిన్లు, టైపు రైట ర్లు, టెలిఫోన్లు, పాతకాలపు కమ్యూ నికేషన్ పరికరాలను నేరుగా సంద ర్శించి వాటి పనితీరును తెలుసు కోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# ఫూలే సినిమాలో అభ్యంతరాలు ఉన్నాయని నిలుపుదల చేయడం సరికాదు.

## - బీసీ నేత లింగంగౌడ్ ఆగ్రహం



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 16:**

ఎన్నో సంవత్సరాలుగా కులవ్యవస్థ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఫూలే సినిమాను ఆపడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సినిమా 2025 ఏప్రిల్ 11న విడుదల కావాల్సి ఉండగా బ్రాహ్మణ సమాజాన్ని తప్పుగా చూపించారని, కులవాదాన్ని ప్రోత్సాహించేవిధంగా ఉందని కొన్ని బ్రాహ్మణ సంఘాలు ఆరోపించడంతో సినిమాను నిలుపుదల చేశారని ఇలా చేయడం మెజార్టీ వర్గాల ప్రజలను అవమానించడమేనని అన్నారు.సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు జరిగిన అన్యాయాన్నీ చూపించారని ఆ సినిమాకు దర్శకత్వం వహించింది స్వయానా బ్రాహ్మణుడేనని అన్నారు. వెంటనే ఆ సినిమాను విడుదల చేయాలని లింగంగౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్, ఓయు జెఎసి చైర్మన్ బండి నరేష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర మోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం నేత గోదా రవీందర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యుడిగా వర్రె వెంకటేశ్వర్లు ఎన్నిక



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 16:**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యుడిగా వర్రె వెంకటేశ్వర్లు నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన ను ఘనంగా సత్కరించిన చెడే మహేందర్, చెడే అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు,కాగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యునిగా వర్రె వెంకటేశ్వర్లు నియమితులైన సందర్భంగా, హైదరాబాదులోని ఆయన నివాసానికి టీపీసీసీ రాష్ట్ర నాయకులు చెడే మహేందర్ , యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు చెడే అంబేద్కర్ వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెంకటేశ్వర్లు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. "వర్రె వెంకటేశ్వర్లు వంటి అర్హులైన నాయకుడికి ఈ పదవి రావడం సూర్యా పేట్ జిల్లాకు గర్వకారణం. ఇది రాష్ట్ర ప్రభుత్వ నమ్మకానికి ప్రతీక." అని వారు పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన దాసోజు శ్రావణ్ కుమార్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 16:**

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత డా. దాసోజు శ్రవణ్ కుమార్ బుధ వారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్, మల్లారెడ్డి శంభీపూర్ రాజు, బాల్క సుమన్, నవీన్ కుమార్, గెల్లు శ్రీనివాస్ మరియు తదితర బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్సీ ఎన్నికైన దాసోజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు, అలాగే తన వద్దకు వచ్చే వారికి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు అండగా ఉంటానని శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు,

# సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ

**వెలుతురు,సిటీ కల్చరల్ 16ఏప్రిల్ :**



తెలుగు సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ అన్నారు. ఉజ్వల సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్ సహకారంతో వివిధ రంగాలలో సేవలందించిన వారికి ఉజ్వల నంది పురస్కారాలను జయ ఇంటర్నేషనల్ హోటల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దైవజ్ఞ శర్మ, ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణుడు శివ నరసింహన్ తాంత్రి , ప్రముఖ సామాజికవేత్త పార్థసారథి రెడ్డి , గౌతమ్ ఎంటర్ప్రైజెస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉజ్వల సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. పురస్కారాలతో సమాజంలో మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. ఉజ్వల సంస్థ నగరంలోని కాకుండా దేశ రాజధానిలో కూడా అనేక కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. వివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించి వారిని ప్రోత్సహించడం సంతోషదాయకమన్నారు. సభకు ముందు సంగీత డాన్స్ అకాడమీ, డీజీ అకాడమీ చిన్నారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గురుస్వామి డాక్టర్ ఎస్. రాజు, ప్రముఖ వైద్యుడు, సామాజికవేత్త వీరభోగ వసంత రాయులు, ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు శ్రీలత, సంస్థ అధ్యక్షురాలు ఎం లక్ష్మి పాల్గొన్నారు.

# తాళ్ల రాంపూర్ గీత కార్మికులపై సాంఘిక బహిష్కరణ ఎత్తివేయాలి

**గౌడ మహిళలను గుడి నుండి గెంటివేసి, ఈత చెట్లను తగలబెట్టిన వీడీసీ సభ్యులను కఠినంగా శిక్షించాలి**

**నిజామాబాద్ జిల్లాలో చట్ట విరుద్ధంగా ఏర్పాటైన వీడీసీ లను తక్షణమే నిషేధించాలి**

**రౌండ్ టేబుల్ సమావేశంలో గౌడ , సామాజిక సంఘాల డిమాండ్**

**ఏప్రిల్ 25 న గీత కార్మికులకు మద్దతుగా వేలాది మందితో చలో తాళ్ల రాంపూర్.**

**యంవి రమణ రాష్ట్ర కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ.**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 16:** నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గత ఆరు నెలలుగా కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి . గౌడ మహిళలను శ్రీరామనవమి సందర్భంగా గుడి నుండి గెంటివేసి, గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఈత చెట్లను కాల్చివేసిన దుర్మార్గులను తక్షణమే అరెస్టు చేయాలని, వీడీసీ లను నిషేధించాలని ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి. రమణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీడీసీల ముసుగులో రాజ్యాంగేతరశక్తులుగా వ్యవహరించడమే కాకుండా దళితులు బలహీన వర్గాలను సాంఘిక బహిష్కరణలకు గురి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచులు ఎంపీటీసీలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లాంటి ఉన్నత అధికారులు వీడీసీల అరాచకాల పట్ల ఉదాసీనంగా ఉంటున్నారని అన్నారు. కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారిపై వీడీసీలు తమ ఆధిపత్యాన్ని అంగీకరించి అణిగిమనిగి ఉండాలని హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. తాము చెప్పినట్టు వినని వారిపై సాంఘిక బహిష్కరణకు గురి చేస్తున్నారని అన్నారు. ఆరు నెలల క్రితం ఈ సాంఘిక బహిష్కరణ జరిగి గీత కార్మికులు నానా ఇబ్బందులు పడుతుంటే జిల్లా ఎస్పీ కలెక్టర్ ఆ జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు? ఏప్రిల్ 6 న శ్రీరామనవమి సందర్భంగా పూజ కోసం గౌడ మహిళలు గుడికి వెళితే అవమానించి గుడి నుంచి గెంటి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తమ గోడు వినిపించుకుందామని వారు వెళితే సుమారు 150 ఈత చెట్లను తగలబెట్టారని వాటి ద్వారా ఉపాధి పొందుతున్న వారి పొట్టలు కొట్టారని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విలేజ్ డెవలప్మెంట్ కమిటీల అరాచకాల్ని ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు చెక్ పెట్టాలని వీడీసీలను నిషేధించాలని డిమాండ్ చేశారు.. జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులు తక్షణమే ఆ గ్రామాన్ని సందర్శించి సాంఘిక బహిష్కరణ ఎత్తివేసి వీడీసీలను సమూలంగా నిషేధించాలని గ్రామాలలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని సంఘాలు డిమాండ్ చేశాయి. అందుకు పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ గారు, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారు,బీసీ కమిషన్ చొరవ చూపాలన్నారు. ఈనెల 25 న వేలాది మందితో చలో తాళ్ల రాంపూర్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి .ఆశయ్య, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్, గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయకుమార్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు జెక్కే వీరస్వామి గౌడ్, జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర మల్సూరు గౌడ్, జై గౌడ సేన రాష్ట్ర అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నరేష్ , హైదరాబాద్ కార్యదర్శి మిర్యాల గోపాల్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొప్పు పద్మ,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య , క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# గాంధీ కుటుంబం పేరుతో అనేక తప్పులు

## - బీజేపీ నేత కాసం




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 16:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు నేషనల్ హెరాల్డ్ కేసుపై దేశ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ నేపథ్యంలో ఒక కుటుంబం చేసిన అవినీతి దాగడానికి కోర్టులను, చట్టవ్యవస్థను గౌరవించకపోవడం అత్యంత దురదృష్టకరం అని కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు, గాంధీ కుటుంబం పేరుతో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ వ్యవహరిస్తున్నారు.కోర్టులు తమ తప్పులను ప్రశ్నించవద్దన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలపై కేసులు పెట్టాలని, వారిని జైలులో పెట్టాలని బీజేపీ ఎప్పుడూ ప్రయత్నాలు చేయలేదు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టపరమైన సంస్థలే విచారణ చేస్తున్నాయి.ప్రజలను మోసం చేసి, అక్రమ పద్ధతుల్లో ప్రజల సొమ్మును వాడుకోవడం, కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాల కోసం ఖర్చుపెట్టడం వారికి పరిపాటిగా మారింది. ఇప్పుడు ఆ తప్పులను కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ నాయకులు దేశవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్నారు.నేషనల్ హెరాల్డ్ కేసుకు భారతీయ జనతా పార్టీకి ఏమాత్రం సంబంధం లేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఈవ్యవహారం తో ఎలాంటి సంబంధం లేదు. ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలని కాసం కోరారు, రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రచారం చేస్తూ సామాజిక న్యాయం కోసం మాట్లాడతామని రాహుల్ చెబుతుంటాడు. కానీ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహ రించడమే ఆయన వాస్తవ స్వరూపం.1938లో నేషనల్ హెరాల్డ్ పత్రికను స్థాపించారు. ఈ పత్రికను అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (AJL) ప్రచురిస్తుంది. 2008లో ఆర్థిక సంక్షోభం కారణంగా నేషనల్ హెరాల్డ్ పత్రికను మూసివేశారు. దాంతో AJL తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడిందనీ కాసం తెలిపారు, 2010లో యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (YIL) అనే కంపెనీ స్థాపించబడింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తలా 38 శాతం వాటా కలిగి ఉన్నారనీ ఆరోపించారు వాస్తవానికి AJL ఆస్తుల మొత్తం విలువ రూ. 2,000 కోట్లు ఉన్నప్పటికీ, YIL సంస్థ కేవలం రూ. 50 లక్షలతో వాటిని సొంతం చేసుకుంది.2012లో సుబ్రమణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ కేసు దాఖలు చేశారు. YIL సంస్థ ద్వారా రూ. 2,000 కోట్ల విలువైన AJL ఆస్తులను కేవలం రూ. 50 లక్షలతో కొనుగోలు చేయడం అవినీతి ఆరోపణలకు దారి తీసిందనీ ఆయన ఆరోపించారు,2013లో సీబీఐ ఈ కేసుపై దర్యాప్తు ప్రారంభించింది. అయితే, సీబీఐ దర్యాప్తును అర్ధాంతరంగా నిలిపివేసినా, ఈడీ దర్యాప్తు కొనసాగింది.2023 నవంబరులో ఈడీ, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (AJL) కు చెందిన రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది.YIL సంస్థకు చెందిన రూ. 751.9 కోట్ల విలువైన ఆస్తులను కూడా స్వాధీనం చేసింది.2025, ఏప్రిల్ 5న ఈడీ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన నిందితులుగా పేర్కొందాన్నారు, ఈడీ చేసిన చార్జ్‌షీట్ ప్రకారం, కోర్టు విచారణకు ఆదేశించగానే కాంగ్రెస్ పార్టీ కోర్టు ఎదుట వేలాదిమంది కార్యకర్తలతో ధర్నాలు నిర్వహించింది. కోర్టు తీర్పును గౌరవించకుండా వ్యవహరించింది. కోర్టు తీర్పును కూడా అగౌరవపర్చేలా నకిలీ గాంధీ కుటుంబం వ్యవహరించింది. దేశ వ్యాప్తంగా కూడా ధర్నాలు చేపట్టింది.ఏప్రిల్ 25, 2025న ప్రత్యేక కోర్టు విచారణ ప్రారంభించనుంది. అయినా కూడా న్యాయస్థానాలపై ఒత్తిడి తీసుకురావడంలో, కోర్టులను, రాజ్యాంగాన్ని అగౌరవపర్చడంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ముందున్నారని ఆయన విమర్శించారు, YIL సంస్థ ద్వారా విలువైన AJL ఆస్తులను కేవలం రూ. 50 లక్షలతో సేకరించడం, ఇందుకు ప్రధాన నాయకులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవడం సిగ్గుచేటు అని కాసం విమర్శించారు ,ఈడీ ఇప్పటికే విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నది. చార్జ్‌షీట్ దాఖలుతో కేసు వేగంగా కొనసాగుతోంది. అయినప్పటికీ సోనియా, రాహుల్ తప్పించుకోవడానికి ప్రయ త్నిస్తున్నారు.ఈడీ, ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ చార్జ్‌షీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు శామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి పలువురు నేతల పేర్లు ఉన్నాయనీ కాసం చెప్పారు,ఈడీ ఆధారాల ప్రకారం, YIL సంస్థ 2010లో AJL సంస్థ యొక్క విలువైన ఆస్తులను కేవలం రూ. 50 లక్షలకే సొంతం చేసుకుంది. ఇది పెద్ద స్థాయి మోసం. హర్యానాలో 2010లో రియల్ ఎస్టేట్ ఒప్పందం కేసులో రాబర్ట్ వాద్రాను (ప్రియాంక గాంధీ భర్త) ప్రశ్నించి, తరువాత చార్జ్‌షీట్ దాఖలు చేశారు,సోనియా గాంధీ కుటుంబం అవినీతిలో ఇమిడిపోయిన కుటుంబం. అయినప్పటికీ వారు న్యాయ ప్రక్రియను తక్కువ చేస్తూ, కోర్టులను గౌరవించకుండా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన చర్య. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని గౌరవించాలని బిజెపి స్పష్టంగా హెచ్చరిస్తోంది.ఇప్పటికైనా చట్టాన్ని గౌరవించాలని కాంగ్రెస్ పార్టీకి హెచ్చరిస్తున్నాం. గాంధీ వారసులమని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. సోనియా, రాహుల్ గాంధీలు అసలైన గాంధీ వారసులు కాదు నకిలీ గాంధీ వారసులు అని కాసం వెంకటేశ్వర్లు అన్నారు,

# ఉర్దూ దేశీయ భాషే

- దానిని తిరస్కరించే అధికారం లేదు
- ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్16( వెలుతురు):** సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపింది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.



# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు మే 10వరకు పొడిగించాలి



**వెలుతురు, హైదరాబాద్ 16ఏప్రిల్ :** రాజీవ్ యువవి కాసం పథకం దరఖాస్తు చేసే గడువును పొడిగించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జంగం దశరథ్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లకుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజులుగా రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసేందుకు ఆన్లైన్ పోర్టల్లోకి వెళ్లిన వారికి నిరాశే ఎదురవుతోందన్నారు. సర్వర్ బిజీ, సర్వర్ డౌన్ అంటూ మెసేజ్ లు వస్తున్నాయ న్నారు. దీనివల్ల అనేకమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యుఎస్ నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోలేద న్నారు. సెలవులు రావడంతో తహసీల్దార్ కార్యాలయాల్లో ఇన్ కం, కుల ధ్రువీకరణ పత్రాలు చాలా మంది నిరుద్యోగులకు అందలేద న్నారు. అయితే ఆ పత్రాలు తెచ్చు కున్నవారేమో... సర్వర్ డౌన్ కావ డంతో దరఖాస్తు చేసుకోలేకపో యారన్నారు. ఇప్పటికైనా సర్వర్ లో పొరపాట్లు సరిదిద్ది దరఖాస్తు చేసుకునే గడువును మే 10 వరకు పెంచాలని దశరథ్ కోరారు. సమావే శంలో టీడీపీ నేతలు భవాని శ్రీనివా స్, నైషధం సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యంలో కందుకూరి, బిరుదురాజు రామరాజు వేగుచుక్కలు.



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 16:** తెలుగు భాష చైతన్య సమితి ఆధ్వర్యంలో కందుకూరు వీరేశలింగం గారి మరియు బిరుదు రాజు రామరాజు గారి శతజయంతి ఉత్సవాలు శ్రీధర్ ప్లాజా నల్లకుంట యందు తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు బడే సాబ్ గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా ప్రముఖ కవులు గంట మనోహర్ రెడ్డి రామకృష్ణ చంద్రమౌళి గారు పాల్గొని వారి జయంతి నివాళులు అర్పించారు. గంటా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కందుకూరు వీరేశలింగం చేసిన భాషా సేవ గురించి సంఘసంస్కరణల గురించి విశేషంగా కొనియాడారు అదేవిధంగా పేర్కొందగిన బిరుదు రాజు రామకృష్ణ గారి గురించి రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ జానపద సాహిత్యం కి బిరుదు రాజు వారు చేసిన కృషి అద్వితీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగు భాష చైతన్య సమితి ప్రధాన కార్యదర్శి డా.ఎడ్ల కల్లేశ్. తెలుగు భాషా చైతన్య సమితి ప్రధాన సంపాదకుడు డాక్టర్ జయప్రకాష్, తెలుగు భాష చైతన్యకార్యవర్గ సభ్యులు. ఎల్ జగన్, ఆర్. ప్రవీణ్, డాక్టర్ డి గిరీషం తదితరులు పాల్గొన్నారు.

# గౌనీ వీరస్వామి గౌడ్ కూతురు వివాహంలో పాల్గొని వధువు వరూలను ఆశీర్వదించిన రాజ్యసభ మెంబర్, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



**తూర్కయంజాల్ వెలుతురు ఏప్రిల్ 16:** తూర్కయంజాల్ VMR లో గౌనీ వీరస్వామి గౌడ్ కూతురు వివాహంలో సందడి చేసిన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, బీసీ సంఘం నాయకుడు గౌని, వీరస్వామి గౌడ్ కూతురు వివాహం VMR ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా జరిగింది ఈ పెళ్లికి పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు, కులసంగల నాయకులు వచ్చి వధువు వరూలను ఆశీర్వదించారు ఈ పెళ్లికి ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య మరియు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అల్లంపల్లి రామకోటి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతల రామ్మూర్తి గౌడ్, బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మణికంఠ,రవికుమార్,శేఖర్,మహేష్ గౌడ్,రామ్మోహన్గౌడ్, దయానంద్ గౌడ్, చాలా ప్రముఖులు సందడి చేశారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత వెంకటేష్ గౌడ్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 16:** మాజీ సీఎల్పీ నేత , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలనీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు పోలగోని వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు,తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో నీతి నిజాయితీ నైతిక విలువలతో కూడిన రాజకీయాలు సాగించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా బాధాకరం అని వెంకటేష్ గౌడ్ పేర్కొంటూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని వెంటనే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు,

# ఈడి కార్యాలయం ముందు కాంగ్రెస్ నిరసన, ధర్నా లు

(రావర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 16:**
నేషనల్ హెరాల్డ్ విషయంలో బీజేపీ కక్ష పూరితంగా ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఈ.డి కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ధర్నా , నిరసన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి హనుమంతరావు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి ,కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గము, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ,మైనార్టీ చైర్మన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు,

## మద్యం కేసులో విజయసాయికి సిట్ నోటీసులు

*నేడు హాజరవుతున్నట్లు వెల్లడించిన మాజీ ఎంపి*

**విజయవాడ,ఏప్రిల్16( వెలుతురు):**
మద్యం కేసులో విచారణకు హాజరు కావాలంటూ ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి నోటీసులు జారీ చేసింది.. విజయవాడలో ఉన్న సిట్ కార్యాలయానికి ఈనెల 18వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే ఈ కేసులో విచారణకు రావాలని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసినా.. ఆయన విచారణకు హాజరు కాలేదు.. తాజాగా విజయసాయి రెడ్డికి సిట్ నోటీసులు జారీ అయ్యాయి.. అయితే, మద్యం కుంభకోణంలో రేపు ఉదయం 10 గంటలకు విచారణకు హాజరవుతున్నారు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి.. అంటే నోటీసుల్లో పేర్కొన్న దానికంటే ఒకరోజు ముందుగానే విచారణకు వెళ్లబోతున్నారు.. ఈ మేరకు సిట్ అధికారులకు సమాచారం ఇచ్చారు సాయిరెడ్డి.. తొలుత ఈ నెల 18న విచారణకు రావాలని నోటీ-సులు ఇచ్చారు సిట్ అధికారులు.. అయితే తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ఉండటంతో 17వ తేదీన విచారణకు వస్తున్నానని సమాచారం పంపించారు విజయ సాయిరెడ్డి.. ఇక, 17వ తేదీన విచారణకు రావాలని, తాము రెడీ అని విజయసాయికి సిట్ సమాచారం పంపింది.

## కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదు

- మోడీకి భూములపై తప్పడు సమాచారం
- స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**
కూలిస్తే కూలిపోయే ప్రభుత్వం కాదని, మోడీకి భూములపై తప్పుడు సమాచారం ఇచ్చారని, స్మితా సబర్వాల్ వ్యవహారంపై చట్టప్రకాం వెళతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. గతంలోనే తాము సుప్రీం ఆదేశాలకు కట్టుబడి ఉంటామని చెప్పామన్నారు. అయితే ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్ర భాజపా నేతలు ఇచ్చిన తప్పుడు సమాచారంతోనే ఈ భూములపై ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారు. కూలగొడితే కూలిపోయే ప్రభుత్వం కాదు మాదని శ్రీధర్‌బాబు అన్నారు.నకిలీ వీడియోస్, ఫొటోలు అన్ని వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నాయి. భూముల విషయం కోర్టుల పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేం అన్నారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన పోస్టుపై చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు. నెమళ్లు జనావాసాల్లోకి రావడం సర్వసాధారణం. ఆ భూముల్లో కూడా ఇలాగే వచ్చాయి అన్నారు. భాజపా, భారాస కలిసే కుట్ర పన్నుతున్నట్లు భావిస్తున్నాం.

## 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ

- ఛైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం

**హైదరాబాద్,ఏప్రిల్16 ( వెలుతురు):**
తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్లు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు వెల్లడించారు.

## జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారు

- 18 నుంచి 24 వరకు సతీసమేతంగా పర్యటన

**న్యూఢిల్లీ,ఏప్రిల్16( వెలుతురు):**
అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన ఖరారైంది. సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి ఇటలీ, భారత్‌లను సందర్శించనున్నారు. ఈ నెల 18 నుంచి 24 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్ష పదవి చేపట్టిన అనంతరం జేడీ వాన్స్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఆయన సతీమణి ఉష తెలుగమ్మాయి అనే విషయం తెలిసిందే. ఇటలీ, భారత్ పర్యటనల్లో భాగంగా ఆయా దేశాల నేతలతో వాణిజ్య, భౌగోళిక రాజకీయ అంశాలపై జేడీ వాన్స్ చర్చలు జరుపుతారని అమెరికా ఉపాధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. భారత పర్యటనలో భాగంగా వాన్స్ కుటు-ంబం దిల్లీ, జైపుర్, ఆగ్రాలను సందర్శించనుంది. ఆయా చారిత్రక ప్రదేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొననుంది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీతో జేడీ వాన్స్ భేటీ-కానున్నారు. భారత్- అమెరికా వాణిజ్య చర్చల వేళ ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఉషా చిలుకూరి అమెరికాలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1970ల్లోనే అమెరికాకు వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. యేల్ లా స్కూల్‌లో ఉషా, జేడీ వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ఇష్టపడి.. 2014లో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం. భర్త విజయంలో ఉష కీలక పాత్ర పోషించారు. అమెరికా సెకండ్ లేడీ హోదాలో తన పూర్వీకుల దేశానికి రావడం ఆమెకు ఇదే తొలిసారి.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం

### తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు










**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వెలుతురు ఏప్రిల్ 16:**
రాష్ట్ర తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యనిర్వాహక సమావేశంలో తీర్మానించిన నిర్ణయం మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో అంతైపల్లి లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఉద్యోగులపై పెరుగుతున్న ఒత్తిళ్లు, వాగ్దానాల అమలులో జాప్యం, ఆర్థిక సమస్యల నేపథ్యంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ఒకటిగా ముందుకు వచ్చి ఈ కమిటీని ఏర్పాటు చేశాయి. గతంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగ సంఘాలు జేఏసీ కింద ఏకతాటిపై పోరాడినట్లే, ఇప్పుడు మళ్లీ ఉద్యోగుల హక్కులను, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ కమిటీ ఏర్పాటైంది. కమిటీ జిల్లా స్థాయిలో అన్ని సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ఉద్యమించేందుకు ఏర్పడినది. ఉద్యోగుల గౌరవం కోసం, వారి హక్కుల కోసం, ప్రభుత్వం పట్ల మౌనంగా ఉండే పరిస్థితి ఇక లేదని జేఏసీ స్పష్టం చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా చట్టబద్ధమైన, పోరాటానికి దిగుతాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వానికి అధికారంలోకి వచ్చి పదిహేనునెలలు గడిచినా, ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీగా పేర్కొన్న పీఆర్సీ, డీఏలు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలన్న డిమాండ్‌కు ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. ఉద్యోగుల ఆరోగ్య సమస్యలకు సంబంధించి మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉండడం, క్యాష్‌లెస్ ఆరోగ్య కార్డుల అమలు లేకపోవడం తీవ్రమైన సమస్యగా మారింది. జీపీఎఫ్‌లు కూడా సమయానికి జమ చేయకపోవడం, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ కూడా ఇంకా కార్యరూపం దాల్చలేదు ఉద్యోగులు భావిస్తున్నారు. సాధారణ బదిలీల పేరుతో ఉద్యోగులను అహేతుకంగా ఒక చోటినుండి మరొకచోటకు మారుస్తూ వారి జీవితాలను కలవరం చేస్తుండటాన్ని జేఏసీ తీవ్రంగా ఖండిస్తోంది. ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు సంబంధించి ఉన్న అన్ని ఆర్థికేతర డిమాండ్లను, ముఖ్యంగా 317 జీవో బాధితుల సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలి. ఉద్యోగుల సమస్యలను విస్మరించిన పరిణామాల్లో ఇక సహనం కోల్పోతున్న ఉద్యోగ సంఘాలు, జేఏసీ ద్వారా తక్షణమే పోరాట కార్యక్రమాలను చేపట్టబోతున్నాయి. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వేగంగా స్పందించకపోతే తీవ్ర కార్యాచరణ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఎన్నికైన జేఏసీ ప్రతినిధులు

చైర్మన్ – శ్రీ బి.రవి ప్రకాష్, TNGOS, MM జిల్లా
సెక్రటరీ జనరల్ – జి.వినోద్ కుమార్, TGOs, MM జిల్లా
అతిరిక్త సెక్రటరీ జనరల్ – వై.రమేశ్వర్ గౌడ్, PRTUTS, MM జిల్లా
డిపార్ట్‌మెంట్ సెక్రటరీ – బి.భరత్ కుమార్, TNGOS, MM జిల్లా
డిపార్ట్‌మెంట్ సెక్రటరీ – ఎ.కురుమూర్తి, TGOs, MM జిల్లా
కో–చైర్మన్ – బి.వెంకటేశ్వర్లు, STUTS, MM జిల్లా
కో–చైర్మన్ – జయ సింహా రెడ్డి, TSUTF, MM జిల్లా
కో–చైర్మన్ – పి.సుధాకర్, TRESA, MM జిల్లా
కో–చైర్మన్ – పి.రాఘవేందర్, TPTF, MM జిల్లా
కో–చైర్మన్ – పి.రాజు, TUTF, MM జిల్లా
కో–చైర్మన్ – శ్రీనివాస్, తెలంగాణ క్లాస్ IV ఎంప్లాయీస్ యూనియన్
కో–చైర్మన్ – మోహన్ రావు, పెన్షనర్స్ అసోసియేషన్
కో–చైర్మన్ – హెచ్.కె.సంతోషి, పాలిటెక్నిక్ అసోసియేషన్
కో–చైర్మన్ – కె.ఆర్.రవి కుమార్, AGI డాక్టర్స్ అసోసియేషన్
కో–చైర్మన్ – కె.శ్రుజన, ఎకనామిక్ & స్టాటిస్టిక్స్ అసోసియేషన్
కో–చైర్మన్ – టి.జగదీష్వర్, TAEOs
కో–చైర్మన్ – రాజ్ కుమార్, TPUS
వైస్ చైర్మన్ – సాముయెల్ పాల్, TNGOS, MM జిల్లా
వైస్ చైర్మన్ – విజయలక్ష్మి, TGPLAs
వైస్ చైర్మన్ – చి.ఆనంద్ రెడ్డి, PRTUTS, MM జిల్లా
వైస్ చైర్మన్ – ఎన్.సుధాకర్ రెడ్డి, STUTS, MM జిల్లా
వైస్ చైర్మన్ – మధన్ రెడ్డి, TSUTF, MM జిల్లా
వైస్ చైర్మన్ – రామకృష్ణ రెడ్డి, TRESA, MM జిల్లా
ఫైనాన్స్ సెక్రటరీ – (ఖాళీ)
పబ్లిసిటీ సెక్రటరీ – డి.రవీందర్, TGOs, MM జిల్లా
సెక్రటరీ – ఈ.ఎస్.ఎస్. గిరి కాంత్, TNGOS, MM జిల్లా
సెక్రటరీ – ఎన్.బ్రహ్మాచారి, TPTF, MM జిల్లా
సెక్రటరీ – జి.శ్రీనివాస్ రెడ్డి, TUTF, MM జిల్లా
సెక్రటరీ – చి.రమేష్, AGI డాక్టర్స్ అసోసియేషన్
సెక్రటరీ – ఎం.శ్రీనివాస్, TNGOS, MM జిల్లా
సెక్రటరీ – వినోద్ కుమార్, ఎకనామిక్ & స్టాటిస్టిక్స్ అసోసియేషన్
సెక్రటరీ – ఎస్.డి.నజీమా, TNGOS, MM జిల్లా
సెక్రటరీ – సునిత, TAEOs
సెక్రటరీ – కె.భాస్కర్ గౌడ్, పంచాయతీ సెక్రటరీస్
సెక్రటరీ – కె.కార్తీక్, TNGOS, MM జిల్లా
సెక్రటరీ – యాదగిరి, సర్వే ల్యాండ్స్ & రికార్డ్స్ ఫోరం
సెక్రటరీ – ఎం.మనిక్యం, HWOs
సెక్రటరీ – కె.వేణు గోపాల్, TNGOS, MM జిల్లా
సెక్రటరీ – శ్రీధర్, TPUS
సెక్రటరీ – జి.రవి యాదవ్, TNGOS, MM జిల్లా

# వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

- స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ
- విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఏప్రిల్16( వెలుతురు):**
వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికే అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో్ర అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.




## నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

- ఇద్దరిని అదపులోని తీసుకున్న పోలీసులు


**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**
భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వదిలిపెట్టడం లేదు. పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా డ్రగ్స్ సరఫరా కొత్తదారులు వెతుక్కుంటున్నారు. మత్తుపదార్థాలు సరఫరా చేస్తూ నమోదవుతున్న కేసులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. తాజాగా మరోసారి డ్రగ్స్ పట్టుపడడం తీవ్ర కలకలం సృష్టించింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. నిందితుల నుంచి రూ.40 లక్షల విలువైన అరకేజీ ఓజి కుష్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి వెల్లడించారు. డ్రగ్స్ విక్రయిస్తున్న ప్రతీక్ బట్‌తోపాటు చంద్రపాలక జయసూర్య అనే మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు- ఖురేషి తెలిపారు. నిందితుడు ప్రతీక్ బట్ ఓ సంస్థలో సూపర్ వైజర్‌గా పని చేస్తూ మత్తుపదార్థాలు అమ్ముతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. గ్రాము ఓజి కుష్ డ్రగ్‌ను రూ.3వేలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు.



బుధవారం మధ్యాహ్నం జయసూర్యకు ప్రతీక్ డ్రగ్స్ అమ్ముతుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ప్రతీక్ నుంచి 500 గ్రాముల ఓజి కుష్ స్వాధీనం చేసుకున్నామని, దాని విలువ రూ.40 లక్షలు ఉంటుందని వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు వారిద్దరినీ అరెస్టు చేసినట్లు- చెప్పారు. నిందితుల నుంచి ఆరు గ్రాముల చరసి, ఆరు విదేశం మద్యం బాటిళ్లు, స్కోడా కారు, ఎలక్ట్రిక్రల్ వేయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నట్లు- కమిషనర్ ఖురేషి వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సైతం ప్రతీక్ బట్ మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్టు- కమిషనర్ ఖురేషి తెలిపారు. ఓజి కుష్ అనేది గంజాయి కంటే 25 శాతం ఎక్కువ మత్తు ఇస్తుందని పేర్కొన్నారు. ఇది విదేశాల్లో ఎక్కువగా వినియోగిస్తుంటారని, గంజాయి లాగా దీన్ని పండించడానికి భూమి అవసరం లేదని చెప్పారు. భారతదేశంలో హిమాలయ పర్వతాల్లో ఓజి ఖుష్ పండించేందుకు అనుకూల వాతావరణం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ డ్రగ్ నీళ్లలోనే ఎక్కువగా పండుతుందని వెల్లడించారు. పట్టుకున్న ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు జాయింట్ కమిషనర్ ఖురేషి తెలిపారు. వీరినుంచి అమెరికాలోని ఫ్లోరిడా, కాలిఫోర్నియాలో పండించే ఓజీ కుష్ అనే డ్రగ్స్‌తో పాటు విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్కోడా కారు, గంజాయి, సింథటిక్ డ్రగ్స్, చరస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు.

## నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు. కాంగ్రెస్ నాయకులు ముందుచూపు లేమి, నిర్లక్ష్యంతో ప్రాజెక్టుల్లో నీళ్లు ఒడిసిపట్టలేదని.. చెరువులు నింపలేదని, భూగర్భ జలాలు పెంచలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడం లేదని అన్నారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు- చేసి తాగు నీళ్లిస్తే, రేవంత్ రెడ్డి కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలన నాటి బిందెలు, డ్రమ్ములు మళ్లీ రోడ్లపై కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఆత్మగల్ల పాలకుడికి, తెలంగాణ ప్రయోజనాలు పట్టని పాపాత్ముడికి ఉన్న తేడా ఇది అని వివరించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనావైఫల్యం తెచ్చిన ప్రజల క'న్నీటి' కరువు అని అన్నారు. ఇకనైనా, ముఖ్యమంత్రి, మంత్రులు అబద్ధాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని ఎక్స్ వేదికగా సూచించారు.

## గచ్చిబౌలి భూములపై వీడియో షేర్

- సీనియర్ అధికారి స్మితాకు పోలీసుల నోటీసులు



**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ స్మితా సబర్వాల్‌కి రాష్ట్ర పోలీసుల నుంచి నోటీసు అందింది. దీనికి కారణం స్మితా సబర్వాల్ సామాజిక మాధ్యమాల్లో కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల అడవి ధ్వంసానికి సంబంధించిన ఓ ఏఐ రూపొందించిన చిత్రం షేర్ చేయడమే. ఈ చిత్రం మార్చి 31న 'సోషల్ మీడియా హ్యాండిల్ నుంచి షేర్ చేయబడింది. ఇది మష్రూమ్ రాక్ వద్ద బుల్‌డోజర్లు, వాటిని చూస్తున్న నెమలి, జింక లాంటి జంతువులతో జిబ్లి స్టైల్‌లో రూపొందించబడినదిగా ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని చిత్రంలో చూపించారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హబీబుల్లా ఖాన్ మాట్లాడుతూ.. భారతీయ నాగరిక సురక్షా సంహిత లోని సెక్షన్ 179 ప్రకారం స్మితా సబర్వాల్‌కు నోటీసు జారీ చేసినట్లు- తెలిపారు. అయితే, నోటీసులో పేర్కొన్న విషయాలను ఇప్పుడే బయటపెట్టలేమని స్పష్టం చేశారు. సెక్షన్ 179 ప్రకారం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి, సంబంధిత వ్యక్తులను స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ స్టేషన్‌కు హాజరయ్యేలా పిలిచే అధికారం కలిగి ఉంటాడు. ఈ నిబంధనల ఆధారంగానే స్మితాకు నోటీసు పంపినట్లు- తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రజా చైతన్యాన్ని కలిగించే భాగంలో ఉన్న ఒక అధికారికి నోటీసు రావడం పట్ల అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏఐ చిత్రాన్ని షేర్ చేయడం వల్ల నేరపూరిత చర్యలకు దిగడమేంటన్న ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి.

## ఉద్యోగులకు ఇంకా అందని జీతాలు

**హైదరాబాద్,ఏప్రిల్16( వెలుతురు):**
తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల చెల్లింపులో ఆలస్యం అవుతోంది. ఫలితంగా చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు బ్యాంక్ ఈఎంఐలు కట్టడానికి ప్రైవేట్ ఫైనాన్సర్ల దగ్గర అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకుంటున్నారు. గత పదేళ్లుగా జీతాలు రావడం చాలా ఆలస్యం అవుతోందని ఉద్యోగులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని.. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోవడం లేదని, దీనివల్ల జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని చెప్పారు. ఇటు ఎన్నికల హామీలను నెరవేర్చడానికి, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాల్సి రావడంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరిగింది.గతంలో ప్రభుత్వం తీసుకున్న భారీ రుణాల వల్ల ఇప్పుడు వాటి వాయిదాలు, వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఇది రాష్ట్ర ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

ముఖ్యంగా రైతు రుణమాఫీ, ఇతర పథకాల కోసం తీసుకున్న రుణాలు చెల్లింపులకు ఆటంకం కలిగిస్తున్నాయికొన్నిసార్లు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఆలస్యం అవుతున్నాయి. ఇది కూడా ఉద్యోగుల జీతాల చెల్లింపుపై ప్రభావం చూపుతుందని అధికారులు చెబుతున్నారు..రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరగడం, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్లు చెల్లించాల్సి రావడంతో.. జీతభత్యాల కోసం ఎక్కువ నిధులు అవసరమవుతున్నాయి. ఇటీవల పదవీ విరమణ వయస్సు పెంచినప్పటికీ, రాబోయే సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ చేయనుండటంతో పెన్షన్ల భారం మరింత పెరిగే అవకాశం ఉంది.ఉద్యోగులకు వేతన సవరణ (PRC), కరువు భత్యం (DA) పెంపుదల వంటి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని అమలు చేస్తే జీతాల చెల్లింపులకు మరింత ఎక్కువ నిధులు అవసరమవుతాయి. ఇది రాష్ట్ర ఖజానాపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది.

కొన్నిసార్లు నిధుల నిర్వహణలో సరైన ప్రణాళిక లేకపోవడం లేదా ఇతర కారణాల వల్ల కూడా జీతాల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి ప్రయత్నిస్తోంది. ఉద్యోగులకు జీతాలు సకాలంలో చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉద్యోగులకు అన్ని వాస్తవాలు తెలియజేసి, ఆర్థిక పరిస్థితులపై వారితో చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల తెలిపారు.జూన్ 2021 నాటి సమాచారం ప్రకారం.. తెలంగాణలో దాదాపు 9.21 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఇందులో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నారు..తెలంగాణలో విద్యాశాఖ, హోంశాఖ, వైద్యారోగ్య శాఖ, రెవెన్యూ శాఖల్లో ఎక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఈ శాఖల ఉద్యోగుల జీతాల కోసం ఎక్కువ నిధులు ఖర్చు అవుతున్నాయి.

# ముఖం చాటేస్తున్న మంత్రులు



**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
కాంగ్రెస్ మంత్రులు గాంధీభవన్ ముఖం చూడటమే మానేశారు. ప్రతివారం ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారని ప్రకటించిన షెడ్యూల్ మూడు రోజుల మురిపెంగా మిగిలింది. ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కార మార్గం చూపాల్సిన మంత్రులు గాంధీభవన్‌కు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇటు కార్యకర్తలు అటు ప్రజలు గాంధీభవన్ చుట్టూ తిరుగుతూ ఇబ్బది పడాల్సి వస్తోందంట.. అసలు మంత్రుల షెడ్యూల్‌లో మార్పులు ఎందుకు వచ్చాయి? మళ్ళీ గాంధీభవన్‌కి మంత్రుల వస్తారా? పార్టీ వర్గాల్లో దానిపై జరుగుతున్న చర్చేంటి?ప్రజా పాలనలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలి, ప్రజలకు దగ్గర కావాలి, ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో వారానికి ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో అందుబాటులో ఉండేలా కాంగ్రెస్ పెద్దలు షెడ్యూల్ రూపొందించారు. సచివాలయంలో మంత్రులు తమ డిపార్టమెంట్ పనులతో బిజీబిజీగా ఉంటారు. కాబట్టి ప్రజలు సచివాలయానికి వెళ్ళినా మంత్రులను కలిసే అవకాశం పెద్దగా ఉండదు . సమస్యలు తెలుసుకునే అవకాశం ఉండదు.అందుకే మంత్రులను కలిసే వెసులుబాటు ఉండాలి, ప్రజల సాధక బాధకాలు చెప్పుకునే సౌలభ్యం ఉండాలనే ఉద్దేశంతో గాంధీభవన్లో వారానికి ఇద్దరు మంత్రులు అందరికీ అందుబాటులో ఉంటారని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రకటించారు. వారంలో ఇద్దరు మంత్రులు పక్కాగా గాంధీభవన్‌కు వస్తారు,ప్రజల సమస్యలు తెలుసుకుంటారు, ప్రజలిచ్చే అర్జీలను తీసుకుంటారు, సమస్యలను పరిష్కరిస్తారనే ఉద్దేశంతో గాంధీభవన్‌లో ఆయన మంత్రుల ప్రోగ్రామ్స్ ను ఏర్పాటు చేశారు.వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం గాంధీభవన్‌లో మంత్రులు అందుబాటులో ఉంటారని పీసీసీ చీఫ్ షెడ్యూల కూడా ఖరారు చేశారు. దానికి తగ్గట్లే ఆరంభంలో కొన్ని వారాలు వారానికి ఇద్దరు చొప్పున మంత్రులు వచ్చారు ప్రజల సమస్యలను విన్నారు. అర్జీలు స్వీకరించారు. సంబంధిత అధికారులు, అదేవిధంగా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. మొదట్లో వారానికి ఇద్దరు మంత్రులు వచ్చేవారు. అది కాస్త తర్వాత వారానికి ఒకే మంత్రి అయ్యారు. మంత్రులు వచ్చినప్పుడు గాంధీభవన్‌కు పెద్ద ఎత్తున ప్రజలు చేరుకొని తమ ఇబ్బందులు చెప్పుకునేవారు. మంత్రులు వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవడంతో గాంధీభవన్ కి వెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడింది.తీరా చూస్తే కొన్ని వారాల నుండి మంత్రులు గాంధీభవన్‌కు రావడం లేదు. పీసీసీ అధ్యక్షుడు కూడా మంత్రులను గాంధీభవన్ కి తీసుకువచ్చే అంశంపై సీరియస్‌గా దృష్టి పెట్టడం లేదనే చర్చ జరుగుతుంది. స్వయంగా తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనే ఉద్దేశంతో కార్యక్రమం మొదలుపెడితే.. కొద్ది కాలంగా మంత్రులు గాంధీభవన్‌కు రాకపోతుండటంతో ప్రజలు కూడా అటు వైపు రావడం మానేస్తున్నారు. ఇక సమస్యలు చెప్పుకుందామని సచివాలయానికి వెళ్తూ తమ శాఖల పనుల మీద మంత్రులు బిజీగా ఉంటున్నారంట. లేకపోతే సంబంధిత మంత్రులు ప్రజలు వెళ్లిన సమయంలో అందుబాటులో ఉండడం లేదంట. కొన్ని సందర్భాల్లో మంత్రులు ఉన్నా మంత్రుల సిబ్బంది తమను కలవనీయకుండా అడ్డుకుంటున్నారని జనం విమర్శిస్తున్నారు.ఓ వైపు గాంధీభవన్ కు మంత్రులు రాకపోవడం.. మరోవైపు సచివాలయంకి వెళ్తే మంత్రులు దొరకకపోవడంతో.. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కార్యకర్తలు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారట. గాంధీభవన్‌కు మంత్రులు వచ్చేలా మరోసారి పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చొరవ తీసుకొని, రెగ్యులర్‌గా వారానికి రెండు రోజులు మంత్రులు అందుబాటులో ఉండేలా చూస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. అంతేకాకుండా నెలారెండు నెలలకు ఒకసారైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీభవన్ కు వచ్చేలా మహేష్ కుమార్ గౌడ్ చొరవ చూపితే ప్రజా సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.మొత్తానికి గాంధీభవన్‌కు మంత్రుల షెడ్యూల్ తప్పడంతో%ా%కాంగ్రెస్ ఏ పని తలపెట్టినా ఆరంభ శూరత్వమే అవుతుందనే చర్చ పొలిటికల్ సర్కిల్లో జరుగుతుంది. మరి గాంధీభవన్ కు మళ్లీ మంత్రులను రప్పించి ఆ విమర్శలను పీసీసీ చీఫ్ తిప్పికొడతారా? కొన్ని వారాలుగా గాంధీభవన్‌లో దర్శనమివ్వని మంత్రులు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తారా? అన్నది చూడాలి.

# నేతలకు రేవంత్ ఫుల్ క్లాస్

## పార్టీలో క్రమశిక్షణపై దృష్టి..





**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణ చుట్టూ కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. పార్టీలో అంతర్గత చర్చలపై కొందరు నేతలు బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు. అధిష్టానానికే వార్నింగ్ ఇస్తున్నారు. చేసులో తనకు పోటీగా ఉన్న సహచర ఎమ్మెల్యేలపై విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రకటనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితీవ్రంగా స్పందించారు. శంషాబాద్‌లోని నోవాటెల్ లో సీఎల్పీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇందులో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి సీఎం క్లాస్ పీకారు.తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ చర్చలు ఊపందుకున్న నేపథ్యంలో, కొందరు నాయకులు మంత్రి పదవుల కేటాయింపుపై బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి కొందరు నాయకులను మంత్రులుగా ప్రకటిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం సీఎల్పీ సమావేశంలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి చర్యలు పార్టీలో గందరగోళాన్ని సృష్టిస్తాయని, నాయకులందరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని రేవంత్‌రెడ్డి హెచ్చరించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన నిర్ణయాలు కాంగ్రెస్ హైకమాండ్ తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. మంత్రి పదవుల ఎంపికలో హైకమాండ్ ఇప్పటికే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఎవరిని మంత్రులుగా నియమించాలనే విషయంలో హైకమాండ్ సూచనల మేరకు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అందరూ ఈ నిర్ణయాన్ని గౌరవించాలని రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి వంటి నాయకులకు స్పష్టమైన సందేశంగా భావిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణ చుట్టూ జరుగుతున్న చర్చలు, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకుల వ్యాఖ్యలు పార్టీ ఐక్యతను దెబ్బతీసే అవకాశం ఉందని రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో, అనవసరమైన ప్రకటనలు, ఊహాగానాలు నాయకులు ఆపాలని, పార్టీలో క్రమశిక్షణ కాపాడాలని ఆయన సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం, పార్టీ ఇమేజ్‌ను కాపాడటం అందరి బాధ్యత అని రేవంత్ రెడ్డి నొక్కి చెప్పినట్లు తెలుస్తోంది.సీఎల్పీ సమావేశంలో మంత్రివర్గ విస్తరణతోపాటు, పార్టీలో అంతర్గత విభేదాలను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడం, పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా, అందరూ ఒక్కతాటిపై ఉండి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో సహకరించాలని కోరినట్లు తెలుస్తోంది.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణను నొక్కి చెప్పే ప్రయత్నంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రివర్గ విస్తరణ సమయంలో నాయకుల మధ్య అసంతృప్తి, వర్గ పోరు తలెత్తే అవకాశం ఉందని, దీనిని నియంత్రించేందుకు రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అంటున్నారు. హైకమాండ్ నిర్ణయాలను గౌరవించడం ద్వారా పార్టీ ఐక్యతను కాపాడాలని భావిస్తున్నారని, ఈ సందేశం చామల కిరణ్ కుమార్ రెడ్డితోపాటు ఇతర నాయకులకు కూడా గట్టిగా చేరిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వరి ఉత్పత్తిలో తెలంగాణ టాప్

## 50 లక్షల టన్నుల బియ్యం మిగులు



**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
ఈ ఏడాది దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ సంవత్సరం దాదాపు 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగిందని, ఇది ఒక రికార్డు అని ఆయన తెలిపారు. ఈ ఘనతకు రైతుల కృషి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, ప్రకృతి సహకారం, కొత్త వరి రకాలు అందుబాటులో ఉండటం కారణమని చెప్పారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం, కేంద్ర నిల్వల కోసం 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించిన తర్వాత కూడా, రాష్ట్రంలో ఇంకా 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మిగులు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఈ మిగులు ధాన్యాన్ని మార్కెట్ చేయడానికి అన్వేషణలో భాగంగా, ఆగ్నేయ ఆసియాలోని ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడానికి ఆ దేశ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దొడ్డు రకాలలో ముఖ్యమైన ఎంటియు-1010 మరియు ఐఆర్-64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేస్తున్నారని, వీటికి ఫిలిప్పీన్స్‌లో అధిక డిమాండ్ ఉందని ఆయన తెలిపారు.వరి సాగులో ఇటీవల రైతులు ఆదరిస్తున్న నేరుగా విత్తే పద్ధతి, రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం, తక్కువ రసాయనాలు కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ఆధునిక బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి ఆధునిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య మాట్లాడుతూ.. ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగుమతి చేసుకునే దేశమేనని, ఆ దేశాన్ని తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్‌గా గుర్తించి చర్యలు తీసుకుంటే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఔత్సాహిక ఎగుమతిదారులకు సరఫరా చేస్తే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమానంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయితే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# వ్యవసాయరంగంపై ఆసక్తిని పెరగాలి

**కరీంనగర్, ఏప్రిల్16( వెలుతురు):**
శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నా నేడు యువత పట్టణాల్లో ఉద్యోగాలు చేసేందుకే అధికంగా ఆసక్తిని చూపుతున్నారని కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు అదే రీతిలో ఉన్నారని తెలిపారు. తరచూ వ్యవసాయ నైపుణ్యతపై శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో రైతాంగానికి సరైన అవగాహన లేక, సేద్యంలో పలురకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ యువతకు సేద్యంలో మెలకువలు, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి, మార్కెటింగ్, సేంద్రియ సేద్యం, తెగుళ్ల గుర్తింపుతో పాటు అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శిక్షణను ఇస్తారన్నారు. రైతుల ఆత్మహత్యలకు కారణాలను అన్వేషించాలని సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన

- అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**గుంటూరు, ఏప్రిల్16( వెలుతురు):**
అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రిచంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే జివి ఆంజనేయులు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాష్ట్రం ఎటువంటి పరిస్థితుల్లో ఉందో ప్రజలకు వివరించి, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏవిధంగా కష్టపడుతున్నదో తెలియజేయాలని సూచించారు.పరిశ్రమల స్థాపనతో ఉద్యోగాల కల్పన సాధ్యమవుతోందని, ఆ దిశగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు.

# లాభదాయక పంటలపై ప్రోత్సాహం

**కడప, ఏప్రిల్16( వెలుతురు):**
జిల్లాలో ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతకు మంచి ఆదాయం వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయాధికారులు అన్నారు. ఇదివరకు సాగు చేసే పంటలతో రైతు ఎలాంటి లాభ నష్టాలను చవి చూశారు, అందుకు కారణాలను కూడా సదరు ప్రణాళికలో ప్రధానంగా ప్రస్తావించాలని ఆదేశించారు. వరి, వేరుసెనగ, పత్తి, మినుము, సజ్జ, జొన్న, తదితర పంటలు జిల్లాలో సాగు చేస్తుంటారని అన్నారు. మట్టి నమూనాలు సేకరించి ప్రయోగ శాలలకు పంపాలని, పంపిన నమూనాలకు పరీక్షలు పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్‌లో వ్యవసాయాధి కారులు పొలం బాట పట్టాల్సి ఉంటుందన్నారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులు ఏ పంటలు సాగు చేస్తే నష్టపోకుండా ఉంటారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు సాగు చేయాలి, తదితర అంశాలతో వ్యవసాయాధి కారులు ప్రణాళిక తయారు చేసి జేడీ కార్యాలయానికి పంపాలన్నారు. ఆయా మండల వ్యవసాయాధి కారులు తమ ప్రాంతాల్లో ఏ పంటలు బాగా సాగు చేస్తారు, అక్కడ ఆ పంటలకు భూమి అనుకూలమైనదేనా? అనేది గమనించి ప్రణాళికలో పేర్కొనాలన్నారు.

# అక్రమ వసలదారులకు ట్రంప్ బంపర్ ఆఫర్

- స్వీయ బిష్కరణ పథకం అందచేస్తామని ప్రకటన
- విమాన ఖర్చులతో పాటు, దారి బత్తెం ఇస్తామని వెల్లడి



**వాషింగ్టన్, ఏప్రిల్16( వెలుతురు):**
అక్రమ వలసదారులను దేశం నుంచి పంపించేందుకు ఇన్నాళ్లూ కఠిన నిబంధనలు అమలు చేస్తూ వచ్చిన అమెరికా ప్రభుత్వం.. తాజాగా వారికి ఓ బంపర్‌ఆఫర్ ఇచ్చింది. ఎవరైతే స్వచ్ఛందంగా అమెరికా వీడి తమ స్వదేశానికి వెళ్లిపోతారో.. వారికి విమాన టికెట్లతో పాటూ కొంత ఆర్థిక సాయం కూడా చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అమెరికా నుంచి బయటికి పంపించడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. అమెరికాలోని వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ దేశం విడిచివెళ్లేవారికి విమాన ఛార్జీలు, స్టైఫండ్‌ను అందిస్తున్నట్లు– చెప్పారు. ఈ సందర్భంగా యాంకర్ ట్రంప్‌కు ఓ వీడియో చూపించారు. ఓ వ్యక్తి 20 ఏళ్ల క్రితం చట్టవిరుద్ధంగా అమెరికాకు వచ్చాడని, ప్రస్తుతం అతికి పిల్లలు కూడా ఉన్నారని ఆ వీడియో సారాంశం. తాను ఓటు వేయలేకపోయినా, తాను ట్రంప్‌కు మద్ధతు ఇచ్చేవాడినని ఆ వ్యక్తి తెలిపారు. ఈ వీడియో చూసిన ట్రంప్.. ఇలాంటి వ్యక్తిని తమ దేశంలో ఉంచుకోవాలని అనుకున్నట్లు– చెప్పారు. ఇలాంటి వారి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా చెప్పారు. వలసదారులను దేశం నుంచి పంపించడమే తమ ప్రథమ లక్ష్యమని, అయితే వారు ఉండడానికి అర్హులని తేలితే.. తిరిగి వెనక్కి తీసుకురావడానికి కూడా అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. స్వీయ బహిష్కరణకు తుది ఉత్తర్వులు పొంది కూడా 30 రోజులు దాటి అమెరికాలో నివసిస్తున్న వారికి రోజుకు 998 డాలర్లు జరిమానాగా విధిస్తామని అమెరికా ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా స్వీయ బహిష్కరణ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. స్వతహాగా దేశాన్ని విడిచిపెట్టి వెళ్లడం వెళ్లాలనేకునే వారికి సాయం అందిస్తామని చెప్పారు. తమ దేశాలకు వెళ్లే క్రమంలో చార్జీలను భరించలేకపోతే.. సబ్సిడీ విమాన సర్వీసుకు కూడా అర్హులవుతారని అధికారులు పేర్కొన్నారు.

# ఎటిఎంలాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తుల వినియోగం

- కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ బిజెపి నేత రవిశంకర్

**న్యూఢిల్లీ, ఏప్రిల్16( వెలుతురు):**
నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టారు. మోడీ కుట్రలతో ఇడి కేసులు నమోదు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఎఐసిసి కార్యాలయంతో పాటు, పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు నిరసనలకు దిగారు. దీనిపై భాజపా స్పందిస్తూ.. చారిత్రక నేపథ్యం గల నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను కాంగ్రెస్ అగ్రనేతలు తమ ప్రైవేటు ఏటీఎంగా వాడుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంది కానీ.. ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేసి నేషనల్ హెరాల్డ్‌కు ఇచ్చే హక్కు లేదని భాజపా సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. దేశ రాజధానిలోని బహదూర్ షా జాఫర్ మార్గ్ నుంచి ముంబయి, లఖ్‌నవూ, భోపాల్, పట్నా వరకు దేశవ్యాప్తంగా ఉన్న విలువైన ప్రజాఆస్తులను యంగ్ ఇండియా లిమిటెడ్ ద్వారా గాంధీ కుటుంబం చేతుల్లోకి బదిలీ చేయడానికి ఈ కార్పొరేట్ కుట్ర పన్నారని ఆరోపించారు. 'అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్' కు సంబంధించిన 99శాతంషేర్లను కేవలం రూ.50 లక్షలకు బదలాయించుకొని, రూ.రెండు వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని గాంధీ కుటుంబం తప్పుడు మార్గాన కైవసం చేసుకుందని ఆరోపించారు. స్వాతంత్ర్యం



కోసం పోరాడుతున్న ప్రజల గొంతును బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ వార్తా పత్రికను గాంధీ కుటుంబం తమ ప్రైవేట్ ఏటీఎంగా వాడుకున్నారని దుయ్యబట్టారు. ఈ కేసును కొట్టివేయించడానికి సోనియాగాంధీ, రాహుల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అవన్నీ విఫలమయ్యానని..చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. అక్రమాలకు పాల్పడినవారు తప్పించుకోవడానికి ఇది కాంగ్రెస్ పాలన కాదని..ప్రధాని నరేంద్ర మోదీ నడిపిస్తున్న దేశమని అన్నారు. ఇక్కడ రాజ్యాంగానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అభియోగపత్రం నమోదు చేసింది. సోనియాను మొదటి నిందితురాలి (ఏ–1)గా, రాహుల్‌ను ఏ–2గా దీనిలో పేర్కొంది. న్యాయరీత్యా విచారణ చేసే హక్కు కోణంలో న్యాయమూర్తి దీనిని పరిశీలించి, తదుపరి విచారణను ఈనెల 25కి వాయిదా వేశారు. కేసు డైరీలను తమ పరిశీలన కోసం సమర్పించాలని ఈడీ తరఫు న్యాయవాదిని ఆదేశించారు. కాంగ్రెస్ నేతలు శ్యాం పిట్రోడా, సుమన్ దుబె తదితరులను కూడా ఈ కేసులో నిందితులుగా ఈడీ పేర్కొంది.

# తిరుమల తులాభారం కానుకల గోల్‌మాల్

- గత వైకాపా హయాంలో కాజేశారు
- టిటిడి సభ్యుడు భాను ప్రకావ్ రెడ్డి ఆరోపణ

**తిరుమల, ఏప్రిల్16( వెలుతురు):**
గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భారీ స్కాం జరిగిందని, కోట్లాది రూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేసారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మీడియాతో మాట్లాడుతూ.. స్వామి వారికి మొక్కులు చెల్లింపులో భాగంగా భక్తులు వివిధ రూపంలో తులాభారం సమర్పిస్తారని, తులా భారం ద్వారా నిత్యం 10 లక్షల రూపాయలు.. కానుకలను భక్తులు సమర్పిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కోట్లాది రూపాయల తులా భారం కానుకలను స్వాహా చేశారన్నారు. తులా భారంలో అక్రమాలు జరిగినట్లు విజిలేన్స్ నివేదిక ఇస్తే.. అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి



మిన్నకుండిపోయారని భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తులా భారంలో అక్రమాలపై విజిలేన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నామన్నారు.

శ్రీవారి ఆలయం వద్ద డ్రోన్ ఎగరడం.. నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రతా సిబ్బంది కొరత వుందని.. సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే యాంటీ డ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కాగా తిరుమల శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతంలో మంగళవారం డ్రోన్ ఎగరడం కలకలం రేపింది. అత్యంత పవిత్రమైన, భద్రతాపరంగా కీలకమైన ఈ ప్రాంతంలో డ్రోన్ కెమెరాను అధికారులు గుర్తించారు. దీనికి సంబంధించి రాజస్థాన్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను తిరుమల విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ మంగళవారం దాదాపు పది నిమిషాల పాటు– శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాను వినియోగించినట్లు– తెలిసింది. అంతకుముందు, ఉదయం నుంచే ఆ వ్యక్తి తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. డ్రోన్ గగనతలంలో ఎగురుతున్న విషయాన్ని గమనించిన విజిలెన్స్ సిబ్బంది తక్షణమే స్పందించారు. ప్రస్తుతం యూట్యూబర్ ను విచారిస్తున్నామని, డ్రోన్ కెమెరా మెమరీ కార్డును స్వాధీనం చేసుకొని అందులోని దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

- భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్16( వెలుతురు):**
హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు విచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇది కక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచారణ ఏమిటని ప్రశ్నించారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు




జారీ చేసి తమముందు హాజరుకావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీసులు అందిన అనంతరం ఆయన నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటల పాటు– ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా.. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈక్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళ్తుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారిస్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలాఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాలా దురదృష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది. ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు–. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్‌ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

## కొండపై డ్రోన్ కలకలం

**తిరుమల, ఏప్రిల్16( వెలుతురు):**
తిరుమల కొండలపై విమానాలు తరచూ ఎగురుతుండటం ఈ మధ్యకాలంలో సర్వ సాధారణమైంది.ఏకంగా శ్రీవారి ఆలయం సమీపంలోనే విమానాల రాకపోకలు సాగించడం భక్తుల కంటపడుతోంది.ఆనంద నిలయం పైనా ఎయిర్ క్రాఫ్ట్ ప్రయాణం భక్తులను కలవరపెడుతోంది. అయితే.. తిరుమల కొండపై విమానాలు ఎగరడం ఆగమ శాస్త్ర విరుద్ధమన్న చర్చ ఎప్పటినుంచో జరుగుతోంది. దీంతో తిరుమల హిల్స్ నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలన్న డిమాండ్ కూడా ఎప్పటినుంచో వినిపిస్తోంది. తిరుమల కొండపై ఆకాశమార్గాన విమాన విహంగం అటుంచితే ఇప్పుడు డ్రోన్ ఎగరడం సంచలనంగా మారింది. ఏడాది క్రితం మాడ వీధుల్లో డ్రోన్ ఎగరడం ఆ తర్వాత వెలుగులోకి రావడంతో టీటీడీ చర్యలు చేపట్టింది.ఇప్పుడు తాజాగా ఓ యూట్యూబర్ తిరుమలలో డ్రోన్ కెమెరా తో చిత్రీకరించడం భద్రతా వైఫల్యాలను మరోసారి ఎత్తిచూపింది. రాజస్థాన్ కు చెందిన ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయ పరిసరాల ప్రాంతాల్లో 10 నిమిషాల పాటు నింగిలో డ్రోన్ తో షూట్ చేశాడు. వెంటనే సమాచారం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు.. యువకుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగుర వేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అన్షుమన్ తరెజా అను ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగురవేసినట్లు టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తెలిపారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని డ్రోన్ స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్లు ప్రకటనలో తెలిపారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రేషన్ కార్డ్ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి

**నల్గొండ, ఏప్రిల్16( వెలుతురు):**
తెలంగాణలో కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అర్హత గల వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. తొలుత గ్రామ సభల్లోనూ, ఆ తర్వాత మీ సేవా కేంద్రాల ద్వారా తెలుపు రంగు రేషన్ కార్డు కోసం లక్షలాది మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. కానీ దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా దాని స్టేటస్ మాత్రం తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తమకు తెలుపు రంగు కార్డు ఈ ప్రభుత్వంలోనైనా వస్తుందా? రాదా? అన్న అనుమానంతో ప్రజలు ఉన్నారు. సంక్షేమ పథకాలు దక్కాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం కావడంతో వీటికి తెలంగాణ వ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఏర్పడింది. గత పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో లబ్దిదారుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. అందిన సమాచారం మేరకు ఆరు లక్షల మందికి పైగానే తెలుపు రంగు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. తెలుపు రంగు రేషన్ కార్డు వస్తే విద్య, వైద్యం విషయాల్లో నిర్భయంగా ఉండటమే కాకుండా ఉచిత విద్యుత్తు పాటు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా లభిస్తుందని ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. తమ రేషన్ కార్డుల పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రజలు తిరిగి మీ సేవా కేంద్రాల వద్ద క్యూకడుతున్నారు. కానీ వారి నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు అయితే రేషన్ కార్డు స్టేటస్ ను తెలుసుకోవడానికి



ప్రభుత్వం సులువైన పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇంట్లో ఉండే రేషన్ కార్డు స్టేటస్ ను తెలుసుకునే వీలుంది. ఫోన్ ద్వారానే స్టేటస్ ను తెలుసుకునే వీలుంది. ఫోన్ లో తెలంగాణ ఫుడ్ సెక్యూరిటీ అధికారిక వెబ్ సైట్ అయిన https://epds.telangana.gov.in/FoodSecurityAct/ ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది. స్క్రీన్ మీద కనిపించే రేషన్ కార్డు ఆప్షన్ పై క్లిక్ చేసిన వెంటనే అనేక ఆప్షన్లు కనిపిస్తాయి. అందులో FSC Application Search చేస్తే మీ రేషన్ కార్డు స్టేటస్ తెలుస్తుంది. మీ సేవా అప్లికేషన్ నసెర్ఫ్ విండో ఓపెన్ అవుతుంది. అందులో ముందుగా మీ జిల్లాను సెలెక్ట్ చేసుకుని మీ సేవా బాక్స్ పై అప్లికేషన్ నెంబర్ టైప్ చేసి క్లిక్ చేస్తే మీరు చేసిన దరఖాస్తు పరిశీలనలో ఉందా? లేదా రిజెక్ట్ అయిందా? అన్నది తెలుసుకోవచ్చు.

# చిత్రసీమలో ఏఐ వినియోగం


## త్వరలోపే కంపెనీ ప్రారంభించనున్న దిల్‌రాజు



టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు సినీ రంగంలో మరో వినూత్న ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నాడు. క్వాంటం ఏఐ గ్లోబల్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మీడియా కంపెనీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వెంచర్ ద్వారా సినీ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మే 4న కంపెనీ పేరు సహా పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ఈ ప్రకటనను దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా విడుదల చేసింది, ఈ సందర్భంగా ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ కొత్త కంపెనీ వినోద రంగానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఏఐ సాధనాలను అభివృద్ధి చేసి అందించనుంది. దిల్ రాజు ఈ సహకారం గురించి మాట్లాడుతూ, సినిమా నిర్మాణంలో ఏఐ సాంకేతికత ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రకటన సినీ అభిమానులు, ఇండస్ట్రీ నిపుణులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ-వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మే9న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ఏడాది చివరలో స్పిరిట్ సెట్స్‌లోకి ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు- తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఏ వార్త అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ షెడ్యూల్‌లో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని టాక్. తన లుక్ కోసం జిమ్‌లో వర్క్‌వుట్ చేయనున్నారట. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ చూడని లుక్‌లో కనిపించనున్నట్లు- సమాచారం. తాజాగా యూఎస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సందీప్ వంగా మాట్లాడుతూ దీని షూటింగ్ అప్‌డేట్ పంచుకున్నారు. చిత్రీకరణ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నట్లు- తెలిపారు. సందీప్ వంగాకు సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ డైరెక్టర్ రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేయనున్నట్లు- తెలుస్తోంది. రామ్ చరణ్ 'పెద్ది' పూర్తయిన తర్వాత ఈ సినిమా ప్రారంభించ నున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం చరణ్ అభిమానులు ఎదురుచూస్తున్నారు.




# డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను

## మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్

డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావరణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నటి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.



# బంధం బలంగా ఉండాలంటే.. ఒంటరితనం రావద్దు

## రష్మిక హాట్ కామెంట్స్



ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫోటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

# అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా

## ఓదెల-2పై శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్



'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమా కోసం ప్రేక్షకులు ఎలా అయితే ఎదురు చూస్తారో.. 'ఓదెల 2' కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్ర ఓపెనింగ్స్ అదిరిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా. టీజర్, -ట్రైలర్స్ నాకు బాగా నచ్చాయి. అందరూ కలిసి చాలా మంచి సినిమా చేశారు. ఈ వేసవికి ఇదే బ్లాక్‌బస్టర్ అవుతుందని నా నమ్మకం అన్నారు. ఈ సినిమా, శివశక్తి పాత్ర నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం అని తమన్నా అన్నారు. ఈ చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా ఇది అందరికీ నచ్చుతుంది. మీ స్పందన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అంది.



# తిరుమలలో విఐపిలకే ప్రాధాన్యం

- సామాన్యులకు దక్కని దర్శనభాగ్యం



**తిరుమల, ఏప్రిల్16( వెలుతురు):**
తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. కంపార్ట్‌మెంట్లో నిండి బయటకు క్యూలు కడుతున్నారు. ఏటా ఇదే తంతు సాగుతోంది. విఐపిలు పదేపదే రావడంతో వారికోసం దర్శనాలను నిలిపివేస్తున్నారు. వారి రాకను నియంత్రిస్తామన్న హామీ నెరవేరడం లేదు. తిరుమల శ్రీవారిని సామాన్యులు మాత్రమే దర్శించుకునేలా ఆంక్షలు విధించాలని భక్తులుకోరుతున్నారు. రద్దీ ఉన్న సమయాల్లోనూ విఐపిలు రావడం వల్ల తీవ్రిబ్బందులు కలుగుతున్నాయని, సామాన్యులకు దర్శనం కలగడం లేదని భక్తులు ఆవేదన చెందుతున్నారు. భక్తులు తమ ఆపదల మొక్కులు తీర్చుకోవడానికి వస్తారని అలాంటి సమయంలో ఆంక్షలు విధించడం సరికాదన్నారు. అయినా దేవుడికి భక్తుడికి మధ్య అధికారుల పెత్తనం ఏంటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. తిరుమలలో ముందు భక్తులకు సత్వర దర్శనం కలిగేలా విఐపిలను నియంత్రించాలని అన్నారు. ఆ నిబంధనేదో ముందు ప్రజాప్రతినిధులకు విధించాలని అంటున్నారు. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం. కావడంతో దేశ విదేశాల నుంచి భక్తులు శ్రీవారిని దర్శించుకుంటారు. ప్రశాంతతకు మారుపేరు తిరుమల.. అయితే పెత్తనం చెలాయించాలను కోవడం సరికాదు. ఇకపోతే ఇటీవల ఇక్కడ అన్యమత ప్రచారాలు, మద్యం, మాంసం తదితర విషయాల్లో కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఎపి ఫైబర్ నెట్ ప్రక్షాళన

- తిష్టవేసుకున్న 500 మందిఉద్యోగుల తొలగింపు

**అమరావతి, ఏప్రిల్16( వెలుతురు):**
ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పులో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

- వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు



**శ్రీశైలం, ఏప్రిల్16( వెలుతురు):**
నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# కాక రేపుతున్న మంత్రి పదవులు





**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
కేబినెట్ విస్తరణ తెలంగాణ కాంగ్రెస్‌లో కాక రేపుతోంది. మంత్రి పదవులపై లుకలుకలు మొదలయ్యాయి. మాకంటే మాకంటూ కేబినెట్ బెర్త్ కోసం కర్చీఫ్ వేస్తున్నారు ప్రముఖులంతా. ఉగాదికే జాబితా వస్తుందనుకుంటే.. అది కాస్తా ఆలస్యం అవుతుండటంతో రచ్చ రాజుకుంటోంది. ఆ ఉక్కబోత భరించలేక ఆశావహులు ఒక్కొక్కరిగా నోరు జారుతున్నారు. బహిరంగంగానే బయటపడుతున్నారు. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. మాజీ మంత్రి జానారెడ్డిని టార్గెట్ చేయగా.. లేటెస్ట్‌గా ప్రేమ్ సాగర్ రావు.. ఓ కుటుంబాన్ని కార్నర్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌లో కలకలం రేపారు.మంత్రి పదవిని అడ్డుకుంటూ.. తన గొంతు కోసేందుకు ఓ కుటుంబం ప్రయత్నిస్తోందంటూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గొంతు కోస్తే ఊరుకోబోనని.. కుటిల యత్నాలను తిప్పికొడతానని హెచ్చరించారు. పార్టీని కష్టకాలంలో కాపాడిన వారికి అవకాశాలు కల్పించాలని.. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేయవద్దన్నారు. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ప్రేమ్ సాగర్ రావు టార్గెట్ చేసింది ఎవరిననే చర్చ జరుగుతోంది తెలంగాణలో.రాజగోపాల్‌రెడ్డి గురించే ప్రేమ్‌సాగర్ అలా అన్నారని కొందరు అంటున్నా.. అది కరెక్ట్ కాదని తెలుస్తోంది. ఆయన మాట్లాడింది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల గురించేనని చెబుతున్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామినే తన మంత్రి పదవికి చెక్ పెడుతున్నారనేది ప్రేమ్ సాగర్ వ్యాఖ్యల అంతరార్థం అంటున్నారు. వివేక్‌తో పాటు కుటుంబంలో ఆయన సోదరుడు వినోద్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు. కొడుకు వంశీ.. ఎంపీగా కొనసాగుతున్నారు. వివేక్ గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత బీజేపీకి మారారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. అందుకే ఆయన్ను టార్గెట్ చేస్తూ.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కామెంట్స్ చేశారు. ఉమ్మడి జిల్లా కోటాలో కేబినెట్ రేసులో ప్రేమ్ సాగర్‌కు వివేక్ నుంచి పోటీ ఉంది. ఆ ఫ్యామిలీ గుత్తాధిపత్యం కోసమే.. తన కేబినెట్ బెర్త్ కన్ఫామ్ కాకుండా అడ్డుకుంటున్నారనేది ప్రేమ్ సాగర్ రావు అక్కసుగా తెలుస్తోంది.పెద్దలు జానారెడ్డిని రాజగోపాల్‌రెడ్డి టార్గెట్ చేసిన మరుసటి రోజే ప్రేమ్ సాగర్ రావు సైతం బహిరంగ ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీలో కాస్త కుదుపు వచ్చినట్టైంది. కేబినెట్ విస్తరణ లేట్ అవుతున్నా కొద్దీ.. ఇలాంటి పరిస్థితులే తలెత్తుతాయని.. అందుకే వీలైనంత తొందరగా ఆ పని పూర్తి చేయాలని అధిష్టానానికి మెసేజ్‌లు వెళ్తున్నాయట. నల్గొండలో రాజగోపాల్‌రెడ్డి బలమైన నాయకుడు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ్ సాగర్ రావు తిరుగులేని నేత. వారికి మంత్రి పదవులు ఇవ్వడంపై పార్టీ పెద్దలెవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. జానారెడ్డి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ఈయన్ను అడ్డుకోవడం అనేది టీ కప్పులో తుఫాను లాంటి వివాదమే తప్ప అంత పెద్దగా చూడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఆదిలాబాద్‌లో మాత్రం ప్రాబ్లమ్ కాస్త సీరియస్ గానే ఉన్నట్టుంది. ప్రేమ్ సాగర్ రావు ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉన్నారు. ఆయన్ను సంతృప్తి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఇంకా ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, చెన్నూర్‌ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు మంత్రి పదవుల రేసులో ఉన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దాదాపు 14 సంవత్సరాలుగా పార్టీని అంటి పెట్టుకుని ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో అందరూ కాంగ్రెస్ పార్టీని వీడిపోయినా ఆయన మాత్రం పార్టీ కోసం ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ సజీవంగా ఉందంటే అది ప్రేంసాగర్‌రావు కృషి వల్లనే అని కాంగ్రెస్ క్యాడర్ భావిస్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 66వేలకుపైగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ప్రధానంగా గడ్డం వివేక్ నుంచి పోటీ వస్తోంది. ఆయన ఎస్సీ నేత కావడంతో ప్లస్ గా మారింది.

అయితే పలుమార్లు పార్టీ మారి వచ్చారు. ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలచిన వెడ్మ బొజ్జు కూడా గిరిజన కోటాలో తనకు పదవి వరిస్తుందనే ఆశతో ఉన్నారు.సామాజిక సమీకరణాలతో తన సీనియార్టీని.. పార్టీకి చేసిన సేవలను గుర్తించకపోతే ఊరుకునేది లేదని ప్రేమ్ సాగర్ రావు బహిరంగంగానే చెబుతున్నారు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని అంటున్నారు. తనకు పదవి రాకుండా.. చేసేందుకు జానారెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు అయిపోయిందని అనుకులోనేలోపే కొత్త కొత్త అడ్డంకులు వచ్చేశాయి. ఉగాది రోజున సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అందరూ మానసికంగా రెడీ అయిపోయారు. ఎవరెవరికి బెర్తులన్నదానిపై కాంగ్రెస్ లో చర్చోపచర్చలు జరిగాయి. కానీ ఆ మూడో తేదీ దాటి పది రోజులు అయినా హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం రావడం లేదు. ఈ లోపు పార్టీ నేతుల ఎవరికి వారు తమకు పదవులు ఇవ్వాల్సిందేనన్న డిమాండ్లపై తెరపైకి వస్తున్నారు. ఒకరికి పదవి ఇచ్చి మరొకరికి ఇవ్వకపోతే అసంతృప్తి పెరిగి పుట్టి మునిగిపోతుందని అసలు మంత్రి వర్గ విస్తరణనే కాంగ్రెస్ హైకమాండ్ ఆలస్యం చేస్తోందన్న ప్రచారం జరుగుతోంది.

# నోరు తెస్తున్న తంటా...



**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
బీఆర్ఎస్ నేతలు నోరు పారేసుకుంటున్నారు. వాళ్లు చేసే వ్యాఖ్యలతో పార్టీ పరువును దిగజారుస్తున్నారు. ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. రాజకీయ విమర్శలు చేయడం వరకూ ఓకే కానీ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామని చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీని మరింత డ్యామేజీ చేస్తాయని చెప్పక తప్పదు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అప్పులు చేయడం మినహా ఏం చేసిందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకోవడం మినహాయించి పేద ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాంటి బీఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను కూలదోసేందుకు ప్రయత్నాలు చేయడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. కవిత వార్నింగ్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదట్లోనే... గతంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి రావడానికి రెడీ గా ఉన్నారని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి నేతలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కాక పుట్టించాయి. కట్ చేస్తే బీఆర్ఎస్ కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపునకు వెళ్లడం చూశాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజా తీర్పును అగౌరవపర్చే విధంగా ఉన్నాయి. అప్పట్లోనే అనేకమంది ఈ వ్యాఖ్యలను తప్పుపట్టారు. తాజాగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు రియల్టర్లకు, వ్యాపారులకు అండగా నిలిచేటట్లు ఉన్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేయాలని వ్యాపారులు, రియల్టర్లు కోరుకుంటున్నారని, అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చి వేయడానికి తాము ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పారని కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మంట రేపుతున్నాయి. కేసీఆర్ ఆత్మగా భావించే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వంపై కుట్ర జరగుతుందనడానికి నిదర్శనమని అన్నారు. మంత్రి వర్గ విస్తరణ జరిగితే ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమని మరో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా వ్యాఖ్యానించారు. అంటే రియల్టర్లకు, వ్యాపారులకు ప్రభుత్వభూములను అప్పగించి వారి వద్ద నుంచి డబ్బులు దండుకోవడానికి బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ జిల్లాల్లో వర్షాలు%% : పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు... దీంతో కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలు తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే కాంగ్రెస్ నేతలు వరసపెట్టి కౌంటర్లు ఇవ్వడంతో పాటు ప్రజల్లో కూడా ఒకరకమైన కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చారు. తనను అడ్డుకున్నా, తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షలకు కూడా సిద్ధమని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తాను అన్న మాటలను వక్రీకరించి చెబుతున్నారని అన్న ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందుతున్నారని అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో నిజానిజాలు ఎంత ఉన్నప్పటికీ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రజాతీర్పును పక్క దోవ పట్టించే విధంగా ఉన్నాయన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇలాగే జరిగితే కారు గ్యారేజీకే పరిమితమవుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# మే 15 నుంచి సరస్వతి పుష్కరాలు






**హైదరాబాద్, ఏప్రిల్16( వెలుతురు):**
తెలంగాణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతీ నది పుష్కరాలకు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పుష్కరాల కోసం దేవాదాయ శాఖ రూ.25 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. పుష్కరాలకు లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున వారి కోసం స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. 2025 మే 15న సూర్యోదయంతో పుష్కర పుణ్యస్నానాలు ప్రారంభమవుతాయి.. మే 26 వరకు కొనసాగుతాయని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఏడాదికి ఓ నదికి పుష్కరాలు వస్తాయ్. 2025లో సరస్వతీ నదికి పుష్కరాలొస్తున్నాయ్.పూర్వం పుష్కరుడు అనే బ్రాహ్మణుడు శివుడి కోసం తపస్సు ఆచరించాడు. భక్తికి మెచ్చి ప్రత్యక్షమైన శివుడు ఏదైనా వరం కోరుకోమని అడిగాడు. ఓ దేవా జీవులు చేసిన పాపాలతో నదులన్నీ అపవిత్రమవుతున్నాయి. నదులు పునీతమైతే ప్రజలు సుభిక్షంగా ఉంటారు ఆ శరీర స్పర్శతో నదులు పునీతం అయ్యేలా వరం ఇమ్మని అడిగాడు. నువ్వు ఏ నదిలోకి ప్రవేశిస్తే ఆ నది పునీతం అవుతుందనే వరం ఇచ్చాడు శివుడు. అలా పుష్కరుడు ఏడాదికి ఓనదిలో ప్రవేశిస్తాడు. అది కూడా బృహస్పతి రాశి మారిన సమయంలో. ఏడాదికి ఓ రాశిలోకి పరివర్తనం చెందుతాడు బృహస్పతి. మొదటి 12 రోజులను ఆది పుష్కరాలుగా, చివరి 12 రోజులను అంత్య పుష్కరాలుగా నిర్వహిస్తారు. బృహస్పతి ఒక్కో రాశిలో ప్రవేశించినప్పుడు క్రమ పద్ధతిలో పుష్కరాలు జరిగేలా రూపొందించారు పండితులు. గురువు మేష రాశిలో ప్రవేశించినప్పుడు గంగానదికి, వృషభ రాశిలో ప్రవేశి స్తే నర్మదానది, మిథునంలో ప్రవేశిస్తే సరస్వతి, కర్కాటకంలో ఉన్నప్పుడు యమునానది, సింహరాశిలో ప్రవేశిస్తే గోదావరి నదికి..ఇలా ఒక్కో రాశిలో ప్రవేశించినప్పుడు ఒక్కో నదికి పుష్కరాలు జరుగుతాయి. అలా ఈ ఏడాది సరస్వతీ నది పుష్కరాలు మే 15 నుంచి 26 వరకు జరుగుతాయిముక్తీశ్వర లింగానికి వున్న నాసిక రంధ్రాల గుండా ఎంత నీరు పోసినా బయటికి రాకుండా భూమార్గంలో ప్రవహించి సరస్వతి నదిరూపంలో గోదావరి, ప్రాణహిత నదులతో కలిసి త్రివేణి సంగమంగా ఏర్పడిందని చెబుతారు. అందుకే సరస్వతీ నదికి గుప్త కామినీ అనే మరో పేరుంది. కాశీ క్షేత్రంలానే కాళేశ్వరం కూడా పిండ ప్రదానానికి ముఖ్యమైన క్షేత్రం అని చెబుతారు. కాశీ కి వెళ్ల లేని వాళ్ళు ఇక్కడ గోదావరి-ప్రాణహిత-సరస్వతి నదుల త్రివేణి సంగమ స్థానంలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో గంగా, యమున మరియు సరస్వతి నదుల సంగమం ఉంది కానీ ఇక్కడ సరస్వతి నది అంతర్వాహిని. ఇంకా గుజరాత్ దగ్గర సిద్ధపూర్, మానా దగ్గర కూడా సరస్వతి పుష్కరాలు జరుగుతాయి. సరస్వతి నది హిమాచల్ ప్రదేశ్‌లోని శివాలిక్ కొండల నుంచి ప్రారంభమై, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల గుండా ప్రవహించి కచ్ సింధుశాఖ వద్ద అరేబియా సముద్రంలో కలుస్తుంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com